మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | పబ్లిషర్ : నగరూరు రాఘవేంద్ర | సంపుటి : 08 | సంచిక : 228 | బుధవారం 25 - 02 - 2026 | పేజీలు: 8 | వెల: 4

## వ్యవసాయ వర్సిటీ ప్రొఫెసర్లకు హైకోర్టు ఊరట




2లో..



### ఝార్ఖండ్‌లో కుప్పకూలిన
## ఎయిర్ అంబులెన్స్

- ☐ రాంచీ నుంచి ఢిల్లీకి వెళ్తుండగా ప్రమాదం
- ☐ ఏడుగురు మృతి, రోగి సహా వైద్య బృందం దుర్మరణం
- ☐ వాతావరణ మార్పులే కారణమని ప్రాథమిక అంచనా

మన గళం, ఛత్రా : ఝార్ఖండ్‌లోని ఛత్రా జిల్లాలో ఎయిర్ అంబులెన్స్ కుప్పకూలి ఏడుగురు ప్రాణాలు కోల్పోయిన ఘటన దేశవ్యాప్తంగా విషాదాన్ని కలిగించింది. కాలిన గాయాలతో తీవ్ర పరిస్థితిలో ఉన్న రోగిని రాంచీ నుంచి ఢిల్లీకి తరలిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ విషయాన్ని పౌర విమానయాన ప్రధాన డైరెక్టరేట్ అధికారులు ధృవీకరించారు. రెడ్‌బర్డ్ ఎయిర్‌వేస్‌కు చెందిన బీచ్‌క్రాఫ్ట్ సి90 విమానం 2 లో..

### నేను ఎంతకాలం ఉంటానో
## తెలియదు

- మార్-ఎ-లాగో ఘటనపై ట్రంప్ తొలి స్పందన
- తుపాకీతో చొరబడిన ఆగంతుకుడిపై కాల్పులు
- గత హత్యాయత్నాలను ప్రస్తావించిన అధ్యక్షుడు



మన గళం వాషింగ్టన్ : మార్-ఎ-లాగో రిసార్ట్‌లోకి తుపాకీతో చొరబడేందుకు ప్రయత్నించిన ఆగంతుకుడిని సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్చి చంపిన ఘటనపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తొలిసారి స్పందించారు. ఈ భద్రతా ఘటనపై కొంత ఆందోళన, మరికొంత వ్యంగ్యంతో ఆయన చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా చర్చనీయాంశమయ్యాయి. వైట్ హౌస్‌లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడిన ట్రంప్, “నేను ఇంకా ఎంతకాలం ఇక్కడ ఉంటానో తెలియదు. నా కోసం తుపాకులు పట్టుకుని ఎంతమంది వేచి చూస్తున్నారో చూశారుగా?” అని వ్యాఖ్యానించారు. గొప్ప 2 లో..

### ‘నగ్న రాజకీయాలు’ వ్యాఖ్యపై
## రాహుల్ ఘాటు ప్రతిస్పందన

- యూత్ కాంగ్రెస్ అర్ధనగ్న నిరసనలపై ప్రధాని వ్యాఖ్య
- అసలైన సిగ్గుచేటు ఏమిటో చెప్పిన రాహుల్
- ట్రేడ్ ఒప్పందం, ఎప్‌స్టీన్ ఫైల్స్‌పై ఆరోపణలు



మన గళం, న్యూఢిల్లీ : ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ సందర్భంగా యూత్ కాంగ్రెస్ చేపట్టిన అర్ధనగ్న నిరసనలను ప్రధాని నరేంద్ర మోదీ ‘నగ్న రాజకీయాలు’గా విమర్శించగా, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఘాటుగా స్పందించారు. ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసనలు హక్కు అని, వాటిని అవమానించడం సరికాదని ఆయన పేర్కొన్నారు. “అహింసతో కూడిన నిరసనలు ప్రజాస్వామ్యానికి పునాదులు. మా కార్యకర్తలు చొక్కాలు విప్పి నిరసన తెలపడం సిగ్గుచేటు అంటున్నారు. కానీ, సెక్స్ అఫెండర్ జెఫ్రీ ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో మీ పేరు, మీ స్నేహితుడి పేరు, మీ కేంద్ర మంత్రి పేరు బయటపడటం కంటే సిగ్గుచేటు మరొకటి ఉంటుందా?” అంటూ రాహుల్ ప్రధాని మోదీని నిలదీశారు. దీనిపై 2 లో..




### లడ్డూ నెయ్యి వ్యవహారంపై
## పవన్ స్పష్టీకరణ

- గత ప్రభుత్వ అధినేతను నిందించలేదని వివరణ
- టీటీడీ పాలకమండలిదే పూర్తి బాధ్యత అని వ్యాఖ్య
- హిందూ ధర్మంపై దాడిగా అభివర్ణన

మన గళం, అమరావతి : తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో వాడిన నెయ్యి కల్తీ వ్యవహారంలో గత ప్రభుత్వ అధినేత తప్పు చేశారని తాను ఎప్పుడూ ఆరోపించలేదని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. అసెంబ్లీలో జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆనాడు నియమితులైన టీటీడీ పాలకమండలిదే పూర్తి బాధ్యత అని పేర్కొన్నారు. దోషులను వెనకేసుకురావడం కాకుండా చట్టపరమైన విచారణకు అందరూ సహకరించాలని సూచించారు. సీబీఐ 2 లో..

### నెయ్యి కుంభకోణం దేవుడికే చేసిన
# అపచారం




- ☐ టెండర్ నిబంధనల మార్పుతోనే కుట్రకు బీజం
- ☐ రసాయనాలు, జంతువుల కొవ్వుతో కల్తీ చేశారని ఆరోపణ
- ☐ సిట్ నివేదికలో సంచలన అంశాలు ఉన్నాయని వెల్లడి
- ☐ ముఖ్యమంత్రి చంద్రబాబు

మన గళం, అమరావతి : తిరుమల తిరుపతి దేవస్థానంలో గత ప్రభుత్వ హయాంలో నెయ్యి సరఫరాలో భారీ కుంభకోణం జరిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరోపించారు. శాసనసభలో మాట్లాడుతూ ఇది దేవుడికే అపచారం చేసిన మహా పాపమని పేర్కొన్నారు. ప్రత్యేక దర్యాప్తు బృందం నివేదికలో ఆధారాలతో కూడిన సంచలన విషయాలు ఉన్నాయని తెలిపారు. శ్రీవారి నైవేద్యానికి వాడే నెయ్యిని ప్రమాదకర రసాయనాలు, జంతువుల కొవ్వుతో కల్తీ చేశారని తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ కుంభకోణానికి బీజం టెండర్ నిబంధనల మార్పుతోనే పడిందని సీఎం వివరించారు. రోజుకు 4 లక్షల లీటర్ల పాలు సేకరించాలనే నిబంధనను తొలగించడం, అనుభవాన్ని మూడేళ్ల నుంచి ఏడాదికి కుదించడం, వార్షిక టర్నోవర్ పరిమితిని రూ.250 కోట్ల నుంచి రూ.150 కోట్లకు తగ్గించడం వంటి మార్పులు ప్రణాళికాబద్ధంగా జరిగాయని అన్నారు. సాంకేతిక పరిశీలనలు, ఫీల్డ్ తనిఖీలకు మినహాయింపు ఇవ్వడంతో అర్హతలేని సంస్థలకు కాంట్రాక్టులు దక్కాయని ఆరోపించారు. సిట్ నివేదిక ప్రకారం సరఫరా చేసిన నెయ్యి అసలు నెయ్యే కాదని, రిఫైన్డ్ పామాయిల్ మరియు ఇతర నూనెలను బేస్‌గా వాడి తయారు చేశారని తెలిపారు. రంగు, వాసన కోసం వివిధ రసాయనాలు కలిపారని, 2024లో వచ్చిన నివేదికలో జంతువుల కొవ్వు అవశేషాలు ఉన్నట్లు తేలిందని పేర్కొన్నారు. ఇది భక్తుల మనోభావాలను తీవ్రంగా 2 లో..

### మంత్రి చొరవతో
## యువకుడికి ప్రాణదానం



- గుండె మార్పిడి శస్త్రచికిత్స విజయవంతం
- దాత గుండెతో చరణ్‌కు కొత్త జీవితం
- రూ.25 లక్షల ఆరోగ్య బీమా పథకానికి గ్రీన్ సిగ్నల్

మన గళం, అమరావతి : ఏపీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవతో తీవ్రమైన గుండె సమస్యతో బాధపడుతున్న ఓ యువకుడికి ప్రాణం దక్కింది. శ్రీసత్యసాయి జిల్లా 2 లో..

### విజయవాడలో విద్యుత్ బస్సుల
## యుగం ప్రారంభం




మన గళం, విజయవాడ : నగరంలో త్వరలోనే విద్యుత్ బస్సులు పరుగులు పెట్టనున్నాయి. రవాణా శాఖ అధికారులు విజయవాడకు 100 విద్యుత్ బస్సులను కేటాయించారు. ప్రధానంగా విద్యాధరపురం డిపోలో వీటి నిర్వహణ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే ఒప్పంద ప్రక్రియ పూర్తవడంతో 2 లో..

## ఏజెన్సీలో మళ్లీ పులి సంచారం

- పాపికొండల నుంచి జనావాసాల వైపు కదలిక
- రంపచోడవరం, మారేడుమిల్లిలో నిఘా ముమ్మరం
- గ్రామస్తులకు అప్రమత్తంగా ఉండాలంటూ హెచ్చరిక



మన గళం డెస్క్ : ఏజెన్సీ ప్రాంతంలో పులి భయం ప్రజలను ఇంకా వీడలేదు. పోలవరం జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో మరోసారి పెద్దపులి సంచారం స్థానికులను ఆందోళనకు గురిచేస్తోంది. ఇటీవల పట్టుకుని పాపికొండలు అభయారణ్యంలో విడిచిపెట్టిన పులే మళ్లీ జనావాసాల వైపు వస్తుండటంతో గిరిజన గ్రామాల్లో భయాందోళనలు నెలకొన్నాయి. 2 లో..

# ఝార్ఖండ్‌లో కుప్పకూలిన ఎయిర్ అంబులెన్స్

సోమవారం సాయంత్రం 7:11 గంటలకు రాంచీ నుంచి బయలుదేరింది. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే వాతావరణం ప్రతికూలంగా మారడంతో మార్గం మార్చాలని పైలట్లు కోల్‌కతా వైమానిక రవాణా నియంత్రణ కేంద్రాన్ని అభ్యర్థించారు. అయితే రాత్రి 7:34 గంటలకు విమానంతో సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి. అనంతరం వారణాసికి ఆగ్నేయంగా సుమారు 100 నాటికల్ మైళ్ల దూరంలో విమానం అదృశ్యమైనట్లు గుర్తించారు. చివరకు ఛత్రా జిల్లా సిమారియా బ్లాక్‌లోని కసారియా అటవీ ప్రాంతంలో విమానం కూలిపోయినట్లు అధికారులు వెల్లడించారు. విమానంలో గ్యాస్ సిలిండర్ పేలుడు వల్ల 63 శాతం కాలిన గాయాలతో చికిత్స పొందుతున్న సంజయ్ కుమార్ (41)ను మెరుగైన వైద్యం కోసం దిల్లీకి తరలిస్తున్నారు. అతనితో పాటు డాక్టర్ వికాస్ కుమార్ గుప్తా, పారామెడిక్ సిబ్బంది సచిన్ కుమార్ మిశ్రా, సహాయకులు అర్చన దేవి, ధూరు కుమార్, సీనియర్ పైలట్ కెప్టెన్ వివేక్ వికాస్ భగత్, కోపైలట్ కెప్టెన్ సవరాజ్‌దీప్ సింగ్ ప్రయాణిస్తున్నారు. ప్రమాదంలో వీరందరూ మృతి చెందినట్లు జిల్లా అధికారులు తెలిపారు. ఉరుములతో కూడిన వర్షం కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. కసారియా అటవీ ప్రాంతం దట్టమైన చెట్లు, కొండలతో కూడుకుని ఉండటం, రాత్రి సమయం కావడంతో సహాయక చర్యలు చేపట్టడం క్లిష్టమైంది. విమానం పూర్తిగా ధ్వంసమైందని అధికారులు తెలిపారు. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలను విమానయాన అధికారులు సమగ్ర దర్యాప్తు అనంతరం వెల్లడించనున్నారు.

# నేను ఎంతకాలం ఉంటానో తెలియదు

నాయకులకే ఇలాంటి ముప్పులు ఉంటాయని, అబ్రహం లింకన్, జాన్ కెన్నడీ వంటి ప్రభావశీల అధ్యక్షులను లక్ష్యంగా చేసుకున్న ఘటనలను గుర్తుచేశారు. "బహుశా నేను కొంచెం తక్కువ ప్రభావశీల నాయకుడిగా ఉంటే బాగుండేదేమో" అంటూ చమత్కరించారు. ఫిబ్రవరి 22 తెల్లవారుజామున సుమారు 1:30 గంటల సమయంలో ఆస్టిన్ టక్కర్ మార్టిన్ (21) అనే యువకుడు షాట్ గన్, ఇంధన క్యాన్‌తో మార్-ఎ-లాగో ప్రహరీని దాటేందుకు ప్రయత్నించినట్లు అధికారులు తెలిపారు. భద్రతా సిబ్బంది హెచ్చరించినప్పటికీ అతడు లొంగకపోవడంతో సీక్రెట్ సర్వీస్ కాల్పులు జరిపింది. ఈ ఘటనలో మార్టిన్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటన సమయంలో ట్రంప్ దంపతులు వైట్ హౌస్‌లో ఉన్నట్లు సమాచారం. గతంలో కూడా ట్రంప్‌పై హత్యాయత్నాలు జరిగిన విషయం తెలిసిందే. తాజా ఘటనలో మృతి చెందిన యువకుడు ఎప్‌స్టీన్ ఫైల్స్ విడుదలకు సంబంధించి ప్రభుత్వంపై అసహనంతో ఉన్నట్లు అతని సందేశాల ద్వారా బయటపడినట్లు దర్యాప్తు సంస్థలు వెల్లడించాయి. ఘటనపై పూర్తి స్థాయి విచారణ కొనసాగుతోంది.

## 'నగ్న రాజకీయాలు' వ్యాఖ్యపై
# రాహుల్ ఘాటు ప్రతిస్పందన



స్పష్టమైన సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అమెరికాతో కుదిరిన వాణిజ్య ఒప్పందం ద్వారా దేశ ప్రయోజనాలు దెబ్బతిన్నాయని ఆరోపిస్తూ, అదే దేశానికి అవమానమని విమర్శించారు. గాంధీజీ, భగత్ సింగ్ చూపిన పోరాట మార్గాన్ని అనుసరిస్తే ప్రభుత్వం ఎందుకు ఉలిక్కిపడుతోందని ప్రశ్నించారు. నిరసనలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ నేతల కుటుంబ సభ్యులను వేధించడం తగదని పేర్కొన్నారు. ఇటీవల వెలుగులోకి వచ్చిన ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ పేరు ఉన్నట్లు వస్తున్న ఆరోపణలను ప్రస్తావిస్తూ రాహుల్ స్పందించారు. ప్రజాస్వామ్యంలో నిరసన హక్కును అవమానించవద్దని, విమర్శలను వ్యక్తిగత దూషణలుగా మలచవద్దని ఆయన హితవు పలికారు.

# లడ్డూ నెయ్యి వ్యవహారంపై పవన్ స్పష్టీకరణ

ఆధ్వర్యంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం నివేదికలో లడ్డూల కోసం వినియోగించిన 68 లక్షల కిలోల నెయ్యిలో పాల చుక్క కూడా లేదని, పామాయిల్ మరియు ప్రమాదకర రసాయనాలతో తయారు చేశారని తేల్చినట్లు పవన్ వెల్లడించారు. 2019 నుంచి 2024 మధ్య కాలంలో విక్రయించిన 48 కోట్ల లడ్డూలలో సుమారు 20 కోట్ల లడ్డూలు ఈ నకిలీ నెయ్యితో తయారయ్యాయని, దీని వల్ల కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి పంపిన లక్ష లడ్డూలు కూడా ఇదే నెయ్యితో తయారయ్యాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో టెండర్ నిబంధనలను సడలించి తమకు అనుకూల సంస్థలకు కాంట్రాక్టులు కట్టబెట్టారని ఆయన ఆరోపించారు. నెయ్యి సరఫరా సంస్థలకు ఉండాల్సిన వార్షిక టర్నోవర్ పరిమితిని తగ్గించడం, అనుభవ నిబంధనలను సడలించడం వంటి మార్పులు ప్రణాళికాబద్ధంగా జరిగాయని తెలిపారు.

# నెయ్యి కుంభకోణం దేవుడికే చేసిన అపచారం

దెబ్బతీసే చర్య అని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో భారీ లంచాలు జరిగాయని కూడా ఆయన ఆరోపించారు. అప్పటి బాధ్యుల ఖాతాల్లో కోట్ల రూపాయలు లావాదేవీలు జరిగినట్లు సిట్ గుర్తించిందని తెలిపారు. నకిలీ ల్యాబ్ నివేదికలు, ఫేక్ ఇన్వాయిస్‌లు, రసాయనాల నిల్వలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నేరపూరిత కుట్ర, ఆహార కల్తీ, మోసం, మత మనోభావాలను దెబ్బతీయడం, అవినీతి నిరోధక చట్టాల కింద కేసులు నమోదు చేసినట్లు సభకు వివరించారు. చట్టం ప్రకారం దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం స్పష్టం చేశారు.

# మంత్రి చొరవతో యువకుడికి ప్రాణదానం

కదిరికి చెందిన చరణ్ కుమార్ మూడు వారాల క్రితం గుండె సమస్యతో హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చేరాడు. వైద్యులు గుండె మార్పిడి తప్పనిసరి అని స్పష్టం చేయడంతో ఆయన తల్లిదండ్రులు మంత్రి సత్యకుమార్‌ను ఆశ్రయించారు. మంత్రి వెంటనే స్పందించి బెంగళూరులోని దేహీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సెంటర్ వైద్యులతో మాట్లాడారు. చరణ్‌ను అక్కడికి తరలించగా డాక్టర్ దుర్గాప్రసాద్ బృందం ఈ నెల 21న గుండె మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసింది. బ్రెయిన్ డెడ్ అయిన 27 ఏళ్ల యువకుడి గుండెను దాతల అంగీకారంతో చరణ్‌కు అమర్చారు. ప్రస్తుతం చరణ్ ఆరోగ్యంగా కోలుకుంటున్నాడని వైద్యులు తెలిపారు. తమ కుమారుడికి ప్రాణదానం చేసిన మంత్రికి, వైద్య బృందానికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఇక రాష్ట్రంలో యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీని హైబ్రిడ్ విధానంలో అమలు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 1.63 కోట్ల కుటుంబాలు లబ్ధి పొందనున్నాయి. ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల వరకు బీమా కవరేజీ ఉండగా, ఏడాదికి రూ.2.50 లక్షల వరకు వినియోగించుకునే అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. తూర్పుగోదావరి జిల్లాలో జరిగిన అనుమానాస్పద మరణాలపై కూడా మంత్రి స్పందించారు. పాలు లేదా ఇతర పదార్థాల కల్తీ కారణంగా ఈ ఘటన జరిగి ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నామని చెప్పారు. నమూనాలను సేకరించి ప్రయోగశాలకు పంపించామని,



నివేదికల ఆధారంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పరిస్థితి ప్రస్తుతం అదుపులోనే ఉందని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు.

# విజయవాడలో విద్యుత్ బస్సుల యుగం ప్రారంభం

మరో ఆరు నెలల్లో ఈ బస్సులు రోడ్లపైకి రానున్నాయి. కాలుష్య నివారణ లక్ష్యంతో కేంద్రం అమలు చేస్తున్న పీఎం ఈ-బస్ సేవ పథకం కింద ఈ బస్సులు నడవనున్నాయి. ప్రస్తుతం నగరంలో సుమారు 400 సిటీ బస్సులు సేవలందిస్తున్నాయి. కొత్తగా విద్యుత్ బస్సులు ప్రవేశంతో పాత, అవసాన దశలో ఉన్న బస్సులను తొలగించనున్నారు. ఫలితంగా దాదాపు 7,000 లీటర్ల డీజిల్ ఆదా కానుంది. తిరుపతి ఐఐటీ బృందం చేసిన అధ్యయనంలో విజయవాడలో కార్బన్ మోనాక్సైడ్ స్థాయిలు ఆందోళనకరంగా ఉన్నట్లు తేలింది. విద్యుత్ బస్సుల రాకతో కాలుష్యం గణనీయంగా తగ్గుతుందని అధికారులు పేర్కొంటున్నారు. విద్యాధరపురం డిపోలో మెరక పనులు, ప్లాట్‌ఫారాలు, కార్యాలయ భవనాల నిర్మాణం సహా సివిల్ పనులకు రూ.12.5 కోట్లను కేటాయించారు. అదనంగా 6,000 కేవీ సామర్థ్యంతో సబ్‌స్టేషన్, ఛార్జింగ్ స్టేషన్ నిర్మాణం, 20 ఛార్జింగ్ పాయింట్ల ఏర్పాటు, వైరింగ్ తదితర విద్యుత్ పనులకు రూ.10.5 కోట్లు వినియోగించనున్నారు. కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం నిధులు సమకూర్చనున్నాయి. పినాకిని మొబిలిటీ సంస్థకు నిర్వహణ బాధ్యతలు అప్పగించగా, 250 మంది డ్రైవర్లను ఆ సంస్థ సమకూర్చనుంది. కండక్టర్లను ఆర్టీసీ నుంచి సర్దుబాటు చేస్తారు. ఒక్కో బస్సులో 40 సీట్లు ఉండగా స్త్రీ శక్తి పథకం వర్తించనుంది. మొత్తం 11 మార్గాల్లో ఈ 100 విద్యుత్ బస్సులను నడపనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 11 నగరాల్లో 750 విద్యుత్ బస్సులను కేటాయించిన విషయం తెలిసిందే. విజయవాడ, నెల్లూరు, గుంటూరు, విశాఖలకు 100 చొప్పున, కాకినాడ, రాజమహేంద్రవరం, మంగళగిరి, కడప, తిరుపతి, అనంతపురం, కర్నూలుకు 50 చొప్పున కేటాయించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ఆధునిక రవాణా సేవలను అందించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి ఇది కీలక అడుగుగా భావిస్తున్నారు.




# ఏజెన్సీలో మళ్లీ పులి సంచారం

గత రెండు రోజులుగా రంపచోడవరం, మారేడుమిల్లి మండలాల అటవీ ప్రాంతాల్లో పులి కదలికలను అటవీశాఖ అధికారులు గుర్తించి నిఘా ముమ్మరం చేశారు. కొద్ది రోజుల క్రితం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పశువులపై దాడి చేసి భయాందోళన సృష్టించిన ఈ పులిని అటవీ అధికారులు కష్టపడి బంధించారు. అనంతరం విశాఖపట్నం జూకు తరలించి చికిత్స అందించారు. ప్రత్యేక కమిటీ నిర్ణయం మేరకు పాపికొండలు అభయారణ్యంలో తిరిగి విడిచిపెట్టారు. ఆ ప్రక్రియకు సంబంధించిన దృశ్యాలను కూడా విడుదల చేశారు. అయితే అభయారణ్యంలో వదిలిన పది రోజుల్లోనే పులి మళ్లీ జనావాసాల సమీపానికి రావడం గమనార్హం. రంపచోడవరం మండలంలోని గెద్దాడ, చిలకమామిడి, బూసిగూడెం అటవీ ప్రాంతాలతో పాటు మారేడుమిల్లి పరిధిలోని పలు గ్రామాల దగ్గర సంచరిస్తున్నట్టు అధికారులు తెలిపారు. పులి కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రత్యేక బృందాలను మోహరించారు. గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ అధికారులు సూచించారు. ముఖ్యంగా రాత్రివేళల్లో ఒంటరిగా బయటకు వెళ్లవద్దని, రైతులు పొలాలకు వెళ్లేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. పరిస్థితిని సమీక్షిస్తూ పులిని తిరిగి అటవీ ప్రాంతంలోకి తరలించే చర్యలపై కూడా అధికారులు పరిశీలన కొనసాగిస్తున్నారు.

# వ్యవసాయ వర్సిటీ ప్రొఫెసర్లకు హైకోర్టు ఊరట

మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లోని నాలుగు వ్యవసాయ విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లకు హైకోర్టులో భారీ ఊరట లభించింది. తమ పదవీ విరమణ వయసును 62 నుంచి 65 ఏళ్లకు పెంచకపోవడాన్ని సవాల్ చేస్తూ వారు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని తప్పుపట్టింది. ఉన్నత విద్యాశాఖ పరిధిలోని ప్రొఫెసర్లకు వయోపరిమితి పెంచి, వ్యవసాయ శాఖ పరిధిలోని వారికి పెంచకపోవడం వివక్ష చూపడమేనని, ఇది రాజ్యాంగంలోని అధికరణ 14కు విరుద్ధమని స్పష్టం చేసింది. జస్టిస్ బట్టు దేవానంద్ నేతృత్వంలోని ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తూ ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, డాక్టర్ వైఎస్సార్ ఉద్యానవన విశ్వవిద్యాలయం, శ్రీ వేంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయం, ఏపీ ఫిషరీస్ విశ్వవిద్యాలయాల పరిధిలో పదవీ విరమణ చేయనున్న పిటిషనర్లను తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు సర్వీసులోనే కొనసాగించాలని ఆదేశించింది. అలాగే ఫిబ్రవరి 15న వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జారీ చేసిన ఆదేశాలను సస్పెండ్ చేసింది.

గతంలో ఉన్నత విద్యాశాఖ పరిధిలో యూజీసీ స్కేల్స్ పొందుతున్న ప్రొఫెసర్ల పదవీ విరమణ వయసును ప్రభుత్వం 62 నుంచి 65 ఏళ్లకు పెంచింది. అయితే అదే ప్రయోజనాన్ని వ్యవసాయ శాఖ పరిధిలోని విశ్వవిద్యాలయాలకు వర్తింపజేయకపోవడంతో ప్రొఫెసర్లు కోర్టును ఆశ్రయించారు. సింగిల్ జడ్జి ముందు ఇది ప్రభుత్వ విధాన నిర్ణయమని పేర్కొనగా, అనంతరం డివిజన్ బెంచ్ ముందు పునర్విచారణ జరిగింది. విచారణలో వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కాంపిటెంట్ అథారిటీ నిర్ణయం మేరకే ప్రతిపాదనలను తిరస్కరించినట్లు తెలిపారు. దీనిపై ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, తిరస్కరణకు గల కారణాలను స్పష్టంగా వివరించలేదని ప్రశ్నించింది. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రస్తుత ప్రభుత్వం ఎందుకు సమర్థిస్తోందని నిలదీసింది. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ, తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది.



# మెరుగైన వైద్యం అందక ఇబ్బంది పడుతున్న రోగులు

- సమయపాలన పాటించని కొందరు డాక్టర్లు
- ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర సేవలు బంద్
- ఇక్కడ మెరుగైన వైద్యం అందక ఆదోనికి వెళ్ళండి కర్నూలు కి వెళ్ళండి అంటూ రెఫర్ ఏంటో
- ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో నైట్ డ్యూటీ డాక్టర్ లు ఉన్నట్టా లేనట్టా
- ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉండే సమస్యలపై పలుసార్లు వార్తలు ప్రచురుంచినా (డీసీహెచ్ఎస్) అధికారి) స్పందించకపోవడమేంటో ?
- ఉన్నది ఉన్నట్టు మాట్లాడి మీడియా వారికి చెబితే బెదిరింపులా పేషెంట్ ఆవేదన
- ఆలూరు ప్రభుత్వ వైద్యాధికారులపై మండిపడుతున్న ప్రజలు పేషెంట్లు

(ఆలూరు మనగళం):

ఆలూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో పేదవాడికి మెరుగున వైద్యం కరువైంది. మంగళవారం ఉదయం ఒక మహిళా పేషంట్ యశీకమ్మ చాతి నొప్పితో ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి 6 గంటల 20 నిమిషాలకు వచ్చినా అక్కడ అందుబాటులో డ్యూటీ డాక్టర్ లేకపోవడంతో ఆ పేషెంట్ నొప్పితో సతమతమయ్యారు. ఆ మహిళా పేషెంట్ కొడుకు రవికుమార్ మీడియా వారితో మాట్లాడుతూ అన్న ఇక్కడకు మేము ఉదయం 6 గంటలకు 20 నిమిషాలకు వచ్చామని ఇక్కడ ఎమర్జెన్సీ డాక్టర్ అందుబాటులో లేదని సిస్టర్లు మాత్రమే ఇక్కడ ఉన్నారని సారు ఇదిగో వస్తాడు అదిగో వస్తాడు అని ఎదురు చూస్తూ ఉదయం 9 గంటల 40 నిమిషాలకు వచ్చి మా అమ్మని చూసి వైద్యం అందించారని అత్యవసర పరిస్థితుల్లో ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే పేదవారికి వైద్యం అందేనా అన్నట్టుగా ఉందని తెలిపారు. అదేవిధంగా ఇక్కడ ఉండే సెక్యూరిటీ గార్డులు బ్లూ కోట్ శానిటైజేషన్ వర్కర్లు ఇక్కడ ఆసుపత్రికి వచ్చిన పేషెంట్లకు బీపీలు చెక్ చేయడం సెలైన్ బాటిల్లు మార్చడం సెలైన్లు తీయడం సూది ఎక్కించడం గాయాలకు కట్టు కట్టడం వంటి పనులు చేస్తున్నారని వీరు చేసే పని ఏమిటి అసలు ఎవరు ఏ పనులు చేస్తున్నారో మాకే అర్థం కావడం లేదు అంటూ మండిపడ్డారు. ఉదయం 10 అవుతున్న కొంతమంది డాక్టర్లు అందుబాటులో లేరని పేషెంట్లు ఆరుబయట సారు అదిగో వస్తాడు ఇదిగో వస్తాడు అంటూ కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూస్తున్నారని ఇక ఇలా ఉంటే సమయానికి పేదవాడికి వైద్యం ఎలా అందుతుందన్నారు. ఒక 15 రోజుల క్రితం మా నాన్నగారిని ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి ముళ్ళు గుచ్చుకుంది అని వస్తే ఆ గాయాన్ని సరిగా పట్టించుకోకుండా కట్టుకట్టి మల్ల కొద్ది రోజులకు రా అని చెప్పి తిరిగి ఆసుపత్రికి వచ్చాక ఆ కట్టు విప్పకుండా దాన్ని శుభ్రపరచకుండా ఊగికె మందులు ఇచ్చి తిప్పుతున్నారని ఆ గాయం ఇప్పుడు చాలా పెద్దగా అయిందని ఇంత నిర్లక్ష్యం ఉంటే ఎలా అంటూ మాకే ఇలా జరిగితే ఇక పక్క పల్లెల గ్రామాల నుంచి రోజు వచ్చే పేషంట్ల పరిస్థితి ఇంకా ఎంత ఘోరంగా ఉంటుందో అర్థం చేసుకోవాలన్నారు.




ఉదయం నేను మీడియా వారికి ఇచ్చిన సమాచారాన్ని డాక్టర్లకు తెలవడంతో వారు నన్ను రూములోకి పిలిచి గడి పెట్టి నువ్వు మీడియా వారికి ఎందుకు చెప్పావు వారిని ఎందుకు పిలిపించావు ఎలా చెప్పావు నువ్వు చూసావా నేను ఎలా కనబడుతున్న అంటూ గట్టి గట్టిగా అరచి నన్ను బెదిరింపులకు గురి చేశారని పేషంట్ కుటుంబ సభ్యులు తెలిపారు. ఇప్పటికైనా వైద్యాధికారులు స్పందించి ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పేదవాడికి అత్యవసర సమయంలో మెరుగైన వైద్యం అందేలా చూడాలని ఆస్పత్రికి వచ్చిన పేషెంట్లు ప్రజలు కోరారు .



## పెండింగ్ ఫీజు బకాయిలు విడుదల చేయాలి,

# జీవో నెంబర్ 77ను రద్దు చేయాలి

ఆలూరు మనగళం: ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఈనెల 27 విజయవాడ ధర్నా చౌక్ లో జరుగు ధర్నాను విజయవంతం చేయాలని గవర్నమెంట్ ఐటిఐ కళాశాల నందు గోడపత్రికలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పిడి ఎస్ యు జిల్లా సహాయ కార్యదర్శి మునిస్వామి మాట్లాడుతూ... రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని కేవలం 1200 కోట్లు ఫీజు బకాయిలు విడుదల చేసి మిగతా బకాయిలను గాలికి వదిలేయడం సరికాదని ఆయన అన్నారు, జీవో నెంబర్ 77 రద్దు చేయాలి, అలాగే ప్రభుత్వ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు యువగలం పాదయాత్రలో ఇచ్చిన హామీలను తక్షణమే




పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఈనెల 27 విజయవాడ ధర్నా చౌక్ దగ్గర జరుగు మహాధర్నాను విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు కార్తీక్ ,మనోహర్, షబ్బీర్ ,సాయి కిరణ్, సుదర్శన్ ,పవన్ కుమార్, సోంశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మ్యాంగో ఫ్రూట్ కవర్స్ పైన అవగాహన కార్యక్రమం



## ఒక రైతుకు కనిష్టంగా 2500 కవర్లు గరిష్టంగా 30 వేల ఒక రూపాయికే ఇవ్వబడును

మన గళం కోడుమూరు: కోడుమూరు మండలంలో లద్దగిరి గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మామిడి తోట రైతులకు మరియు మామిడి తోట యాజమాన్యం చేసే వారికి మ్యాంగో ఫ్రూట్ కవర్స్ పైన అవగాహన కల్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి డా. రాజా కృష్ణ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం మామిడి రైతులకు కవర్లను 50% రాయితీతో ఇస్తుందని ఒక కవర్ రెండు రూపాయలవుతుందని రైతు కు ఒక రూపాయి ప్రభుత్వ రాయితీ వస్తుంది అని తెలిపారు. ఒక రైతుకు కనిష్టంగా 2500 కవర్లు గరిష్టంగా 30 వేల కవర్లు ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. కవర్లు కట్టడం వలన కాయ చీడపీడలకు గురికాకుండా, బంక తెగులు నుండి రక్షణ, కాయ మచ్చలు లేకుండా, నాణ్యంగా, మంచి రంగుతో రావడం జరుగుతుంది , దీనివలన మామిడి రైతు అధిక ఆదాయాన్ని పొందవచ్చు అని తెలిపారు. కవర్లను మామిడి నిమ్మకాయ సైజులో ఉన్నప్పుడు కట్టుకోవాలని తెలిపారు. రైతులు మామిడి కవర్ల కోసం దగ్గరలోని రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని కోరారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు రైతులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కోడుమూరు ఉద్యాన అధికారి మదన్మోహన్, గ్రామ రైతులు రైతు సేవ కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# దుమ్ము-ధూళి నుంచి ప్రజల ప్రాణాలు కాపాడండి

## – సిపిఐ ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి కార్యాలయంలో ఖాళీ కుర్చీకి వినతి

మన గళం కోడుమూరు : కోడుమూరు మండల కేంద్రమైన కొత్త బస్టాండ్ నుంచి పాత బస్టాండ్ వరకు నిత్య రోడ్డుపై ఉన్న దుమ్ము-ధూళితో ప్రజలు, వ్యాపారస్తులు, వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, దానిని అరికట్టాలని సిపిఐ ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి కార్యాలయంలో డిఈ లేకపోవడంతో ఆయన ఖాళీ కుర్చీకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బి.రాజు మాట్లాడుతూ రోడ్డు వెడల్పు కోసం సంవత్సరం కింద రోడ్డును తవ్వి ఇరువైపులా డ్రైనేజీ కాలువ నిర్మాణం చేయడం జరిగింది. కానీ రోడ్డు నిర్మాణం చేయకుండా అలాగే వదిలివేయడంతో ఆరోజు నుంచి మండల ప్రజలు, వ్యాపారం చేసుకునే వారు, వాహనదారులు అనేక అనారోగ్యం సమస్యలతో బాధపడుతూ దుమ్ము, దూళి పీల్చి సైనస్, ఊపిరితిత్తుల వ్యాధుల బారిన పడిన సందర్భాలు అనేకంగా ఉన్నాయని తెలిపారు. రోడ్డును నిర్మించాల్సిన అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడంతో అలాగే వదిలివేశారని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకోని అధికారులు రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టాలని లేకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ప్రజలను, వ్యాపారస్తులను, వాహనదారులను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని




హెచ్చరించారు. ఈ వినతి పత్రం ఇచ్చిన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బి. రాజు,జిల్లా సమితి సభ్యుడు శ్రీరాములు గౌడ్,మాధవ స్వామి,ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి మద్దూర్ రాముడు,మహిళా సమాఖ్య నాయకురాలు సులోచనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారికి కొబ్బరికాయల సమర్పణ





మనగళం, శ్రీశైలం : చైత్రమాసంలో పౌర్ణమి తరువాత శ్రీ భ్రమరాంబాదేవి అమ్మవారికి కుంభోత్సవం జరపడం సంప్రదాయం. ఈ సంవత్సరం ఏప్రిల్ 7న ఈ కుంభోత్సవం నిర్వహించబడుతుంది. అమ్మవారికి సాత్త్వికబలి నిర్వహించేందుకు( కొబ్బరికాయలు, గుమ్మడికాయలు, నిమ్మకాయలు, మొదలగునవి సమర్పించడం) ఈ కుంభోత్సవం జరిపించడం ఆనవాయితీ. కుంభోత్సవం రోజున స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహారతి సమర్పించడం ప్రధాన ఘట్టం. కాగా ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజులలో అమ్మవారికి కొబ్బరికాయలను సమర్పించడం జరుగుతోంది. ఇందులో భాగంగా మంగళవారం అనగా ఈ రోజున (24.02.2026) అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ముందుగా అమ్మవారి ఆలయ ప్రదక్షిణ మండపంలో కొబ్బరికాయలను రాశిగా పోసి పసుపు,కుంకుమలతో వాటికి పూజాదికాలు జరిపించడం జరిగింది. తరువాత అమ్మవారికి ఈ కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి.

# నందీశ్వరస్వామికి విశేషపూజ



మనగళం శ్రీశైలం : లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (24.02.2026) ఆలయప్రాంగణంలోని నందీశ్వర స్వామికి (శనగల బసవన్న స్వామివారికి) విశేషార్చనలను నిర్వహించనున్నది. ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది. నంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతుంది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు.అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది.



# కొర్ర పంట లో పొలం పిలుస్తుంది కార్యక్రమం




మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు గ్రామంలో కొర్ర పంట లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు రబీలో వేసిన సెనగ పంటను తీసి కొర్ర పంట కోడుమూరు గ్రామం లో దాదాపు 200 ఎకరాలలో రైతులు వేయడం జరిగిందన్నారు ఈ సందర్భంగా కోరపంట చేసిన రైతులకు వ్యవసాయ అధికారులు కొన్ని సూచనలు అందించారు మూడవ పంటగా కొర్ర పంటను కొద్దిమంది రైతులు జిడిపి కింద వచ్చు వాటర్ కి వెయ్యడం జరిగిందన్నారు అలాగే రైతులు ఈ కోర్ర పంటకుఎటువంటి రసాయనికెరువులు లేకుండా కొర్ర పంటను సాగు చేస్తున్నారు సమ్మర్ క్రాప్ క్రింద కొర్ర వేసినటువంటి రైతులను పంట నమోదు చేస్తామని రైతులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు శ్రీలేఖ, విజయశాంతి, నగేష్, మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు

# బీటెక్ చదువుతున్న విద్యార్థిని ఆత్మహత్య

మనగళం తిరుపతి : తిరుపతిలోని మోహన్ బాబు యూనివర్సిటీలో బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్న ఓ యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. మంగళం ప్రాంతానికి చెందిన 22 ఏళ్ల విద్యార్థిని కళాశాల బయట ఉన్న ప్రైవేటు వసతి గృహంలో నివసిస్తూ చదువులు కొనసాగిస్తోంది. ఆదివారం రాత్రి ఆమె గదిలో ఉరివేసుకున్న స్థితిలో కనిపించడంతో ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. సహచరులు గమనించి వెంటనే ఆమెను నారావారిపల్లి ప్రాంతంలోని ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ సంఘటనతో కుటుంబ సభ్యులు, సహ విద్యార్థులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. కళాశాల వర్గాల్లోనూ ఆందోళన వ్యక్తమవుతోంది. విద్యార్థిని ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. వ్యక్తిగత సమస్యలేనా, చదువుల ఒత్తిడేనా, లేక ఇతర కారణాలున్నాయా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. వసతి గృహ నిర్వాహకులు, సహ విద్యార్థుల నుంచి వివరాలు సేకరిస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడికానున్నాయి. విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉన్నదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం

మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు ( 24.02.2026) ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు చేయబడ్డాయి. సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు,పెరుగు,తేనె,నెయ్యి, కొబ్బరి నీళ్ళు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.



# బయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల అభిషేకం

మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (24.02.2026) సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించనున్నది. ప్రతీ మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించబడుతున్నాయి. బయలువీరభద్రస్వామివారు శివభక్తగణాలకు అధిపతి. అదేవిధంగా శ్రీశైలక్షేత్రపాలకుడుగా క్షేత్రానికి ఆరుబయట ఉండి, ఎటువంటి ఆచ్ఛాదన, ఆలయం లేకుండగా బయలుగా దర్శనమిస్తాడు కనుక ఆయనకు బయలువీరభద్రస్వామి అని పేరు వచ్చింది. ప్రసన్నవదనంతో కిరీట మకుటాన్ని కలిగి దశభుజుడైన స్వామివారు పది చేతులలో వివిధ ఆయుధాలతో దర్శనమిస్తాడు. స్వామివారికి క్రిందివైపున కుడివైపు దక్షుడు, ఎడమవైపు భద్రకాళి దర్శనమిస్తారు. ఈ స్వామిని దర్శించినంత మాత్రానే ఎంతటి క్లిష్ట సమస్యలైనా తొలగిపోతాయని, వ్యాధులు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని ప్రసిద్ధి. ముఖ్యంగా ఆగమసంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు చాలా విశేషస్థానం ఉంది. క్షేత్ర పాలకుడికి పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయం,బాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. మంగళవారం, ఆదివారం మరియు అమావాస్య రోజులలో చేసే వీరభద్రపూజ అనేక ఫలితాలు ఇస్తుందని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోషాలు, దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.



మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

## స్వేచ్ఛకు పరిమితి లేకపోతే బాధ్యత ఎక్కడ?

మన గళం డెస్క్ : సాంకేతిక విప్లవం మన సంభాషణ శైలిని పూర్తిగా మార్చేసింది. ఒకప్పుడు వార్తలు చేరడానికి రోజులు పట్టేవి. ఇప్పుడు క్షణాల్లో ప్రపంచమంతా చేరుతున్నాయి. ఈ మార్పుకు ప్రధాన వేదిక సామాజిక మాధ్యమాలు. ఇవి ప్రజాస్వామ్య చర్చలకు, సమాచార మార్పిడికి, సామాజిక చైతన్యానికి శక్తివంతమైన సాధనాలు. అయితే ఈ స్వేచ్ఛతో పాటు బాధ్యత కూడా అవసరం. ఈ అవగాహనను పెంపొందించడానికే ప్రపంచ సామాజిక మాధ్యమ బాధ్యత దినం జరుపుకుంటారు. సామాజిక మాధ్యమాలు ప్రజలకు గొంతుక ఇచ్చాయి. ప్రతి వ్యక్తి తన అభిప్రాయాన్ని వ్యక్తపరచగల వేదిక లభించింది. ఇది సానుకూల మార్పులకు దోహదపడింది. సామాజిక ఉద్యమాలు, సేవా కార్యక్రమాలు, అవగాహన ప్రచారాలు వేగంగా వ్యాపించాయి. కానీ ఇదే వేదిక తప్పుడు ప్రచారం, అపోహలు, అసత్య వార్తలకు కూడా మార్గం కల్పిస్తోంది. ఒక అసత్య సమాచారం క్షణాల్లో లక్షల మందికి చేరుతుంది. అది సమాజంలో ఉద్రిక్తతలకు, అపార్థాలకు దారి తీస్తుంది. తప్పుడు ప్రచారం కేవలం సమాచార లోపం కాదు; అది ప్రమాదం. ఆరోగ్య సంబంధిత అపోహలు ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించవచ్చు. సామాజిక అంశాల్లో తప్పుడు వార్తలు విభేదాలను పెంచవచ్చు. అందుకే సమాచారాన్ని పంచుకునే ముందు నిజానిజాలను నిర్ధారించడం ప్రతి ఒక్కరి బాధ్యత. వినడం మాత్రమే కాదు; పరిశీలించడం కూడా అవసరం.

ద్వేష సందేశాలు మరో ప్రధాన సవాల్. భిన్న అభిప్రాయాలను గౌరవించకుండా దూషణలు, అవమానాలు, ద్వేష ప్రచారం సమాజ ఐక్యతను దెబ్బతీస్తాయి. అభిప్రాయ భేదాలు సహజం. కానీ అవి గౌరవంతో వ్యక్తం కావాలి. సంభాషణ వేదిక ద్వేషానికి మారితే ప్రజాస్వామ్య చర్చ బలహీనపడుతుంది. అందుకే డిజిటల్ సంస్కృతిలో మర్యాద, సహనం, పరస్పర గౌరవం అవసరం. యువత సామాజిక మాధ్యమాల ప్రధాన వినియోగదారులు. అందుకే డిజిటల్ బాధ్యతపై వారికి ప్రత్యేక అవగాహన అవసరం. విద్యాసంస్థలు డిజిటల్ నైతికత, గోప్యత పరిరక్షణ, సైబర్ భద్రతపై చర్చలు నిర్వహించాలి. కుటుంబాలు పిల్లలకు బాధ్యతాయుత వినియోగం గురించి మార్గనిర్దేశం చేయాలి. సమయం నియంత్రణ కూడా ముఖ్యం. సామాజిక మాధ్యమాలు ఉపయోగకరంగా ఉండాలి; ఆధారపడే అలవాటుగా మారకూడదు. సాంకేతికతను పూర్తిగా నిరాకరించడం సాధ్యం కాదు. అది మన జీవన భాగమైంది. కానీ దాని వినియోగం సమతుల్యంగా ఉండాలి. గోప్యతను కాపాడుకోవడం, అపరిచిత లింకులు, సందేశాల పట్ల జాగ్రత్తగా ఉండడం, ద్వేష ప్రచారాలకు దూరంగా ఉండడం. ఇవి బాధ్యతాయుత వినియోగానికి అవసరమైన చర్యలు. ప్రపంచ సామాజిక మాధ్యమ బాధ్యత దినం ఒక స్పష్టమైన సందేశాన్ని ఇస్తుంది. స్వేచ్ఛకు పరిమితి ఉండాలి. మాటకు విలువ ఉండాలి. సమాచారాన్ని పంచే ముందు ఆలోచించాలి. ద్వేషం కంటే గౌరవం, సంచలనాల కంటే నిజం, వేగం కంటే బాధ్యత ముఖ్యం. డిజిటల్ ప్రపంచం మన చేతుల్లో ఉంది. దాన్ని సానుకూల మార్పుకు వేదికగా మలచడం మన బాధ్యత. మొత్తంగా సామాజిక మాధ్యమాలు సమాజాన్ని కలుపగలవు, విభజించగలవు కూడా. చైతన్యంతో వినియోగిస్తే అవి అభివృద్ధికి దోహదపడతాయి. బాధ్యత లేకపోతే అవే సమస్యలకు కారణమవుతాయి. అందుకే ఈ దినం మనకు గుర్తు చేస్తోంది. సాంకేతికత శక్తివంతమైనది, కానీ దానికి దిశనిచ్చేది మనమే. ద్వేష సందేశాలు మరో ప్రధాన సమస్య. భిన్న అభిప్రాయాలను గౌరవించకుండా ద్వేషాన్ని ప్రోత్సహించే వ్యాఖ్యలు సమాజ ఐక్యతను దెబ్బతీస్తాయి. అభిప్రాయ భేదాలు సహజం. కానీ అవి పరస్పర గౌరవంతో వ్యక్తం కావాలి. సామాజిక మాధ్యమాలు చర్చలకు వేదికగా ఉండాలి; విభేదాలకు కాదు.

బాధ్యతాయుత వినియోగం ప్రతి ఒక్కరి చేతుల్లోనే ఉంది. ఏమి పంచుకోవాలి? ఎలా స్పందించాలి? అన్న అంశాల్లో అవగాహన అవసరం. యువతలో ప్రత్యేకంగా డిజిటల్ చైతన్యం పెంపొందించాలి. విద్యాసంస్థలు డిజిటల్ బాధ్యతపై చర్చలు నిర్వహించాలి. కుటుంబాలు కూడా ఈ విషయంలో మార్గనిర్దేశం చేయాలి.

సాంకేతికతను పూర్తిగా నిరాకరించడం సాధ్యం కాదు. కానీ దాన్ని సమతుల్యంగా వినియోగించడం సాధ్యం. సమయ నియంత్రణ, గోప్యత పరిరక్షణ, సంభాషణలో మర్యాద ఇవి డిజిటల్ ప్రపంచంలో పాటించాల్సిన నియమాలు. సామాజిక మాధ్యమాలు మంచి మార్పుకు వేదిక కావాలంటే బాధ్యతతో వ్యవహరించాలి. మొత్తంగా ప్రపంచ సామాజిక మాధ్యమ బాధ్యత దినం ఒక అవగాహన సందేశం. స్వేచ్ఛకు పరిమితులు ఉండాలి. సమాచారాన్ని పంచే ముందు ఆలోచించాలి. ద్వేషం కంటే గౌరవం, అపోహల కంటే నిజం, సంచలనాల కంటే బాధ్యత ముఖ్యమని గుర్తు చేసే సందర్భమే ఈ దినం. చైతన్యంతో వినియోగిస్తేనే సాంకేతికత సమాజ పురోగతికి దోహదపడుతుంది. ద్వేష సందేశాలు మరో ప్రధాన సమస్య. భిన్న అభిప్రాయాలను గౌరవించకుండా ద్వేషాన్ని ప్రోత్సహించే వ్యాఖ్యలు సమాజ ఐక్యతను దెబ్బతీస్తాయి. అభిప్రాయ భేదాలు సహజం. కానీ అవి పరస్పర గౌరవంతో వ్యక్తం కావాలి. సామాజిక మాధ్యమాలు చర్చలకు వేదికగా ఉండాలి; విభేదాలకు కాదు బాధ్యతాయుత వినియోగం ప్రతి ఒక్కరి చేతుల్లోనే ఉంది. ఏమి పంచుకోవాలి? ఎలా స్పందించాలి? అన్న అంశాల్లో అవగాహన అవసరం. యువతలో ప్రత్యేకంగా డిజిటల్ చైతన్యం పెంపొందించాలి. విద్యాసంస్థలు డిజిటల్ బాధ్యతపై చర్చలు నిర్వహించాలి. కుటుంబాలు కూడా ఈ విషయంలో మార్గనిర్దేశం చేయాలి.

సాంకేతికతను పూర్తిగా నిరాకరించడం సాధ్యం కాదు. కానీ దాన్ని సమతుల్యంగా వినియోగించడం సాధ్యం. సమయ నియంత్రణ, గోప్యత పరిరక్షణ, సంభాషణలో మర్యాద ఇవి డిజిటల్ ప్రపంచంలో పాటించాల్సిన నియమాలు. సామాజిక మాధ్యమాలు మంచి మార్పుకు వేదిక కావాలంటే బాధ్యతతో వ్యవహరించాలి. మొత్తంగా ప్రపంచ సామాజిక మాధ్యమ బాధ్యత దినం ఒక అవగాహన సందేశం. స్వేచ్ఛకు పరిమితులు ఉండాలి. సమాచారాన్ని పంచే ముందు ఆలోచించాలి. ద్వేషం కంటే గౌరవం, అపోహల కంటే నిజం, సంచలనాల కంటే బాధ్యత ముఖ్యమని గుర్తు చేసే సందర్భమే ఈ దినం. చైతన్యంతో వినియోగిస్తేనే సాంకేతికత సమాజ పురోగతికి దోహదపడుతుంది.

# అంగన్వాడీలకు 26 వేల రూపాయల వేతనం ఇవ్వాలి : యం. డి.అంజిబాబు

**- కర్నూల్ రూరల్ మండలం నుండి 200 పైగా అంగన్వాడి హెల్పర్లు రిలే దీక్ష**



మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గంలో అంగన్వాడీల సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలో భాగంగా రెండవ రోజు కోడుమూరు గూడూరు బెలగల్ కర్నూల్ రూరల్ మండలం నుండి 200 పైగా అంగన్వాడి హెల్పర్లు రిలే దీక్షలో కూర్చున్నారు ఈ దీక్షలకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు హాజరై మాట్లాడారు ఆయన మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులు చాలీచాలని జీతాలతో కుటుంబాలను పోషించలేక పని భారం పెరిగి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు అయినా రాష్ట్ర ప్రభుత్వం గానీ కేంద్ర ప్రభుత్వం గానీ అంగన్వాడీలకు బడ్జెట్లో సరియైన న్యాయం చేయడం లేదు ప్రస్తుతం జరుగుతున్న కేంద్ర రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో శిశు సంక్షేమ శాఖకు బడ్జెట్ కేటాయించడంలో చాలా నిర్లక్ష్యం వహిస్తున్నారు దేశవ్యాప్తంగా 26 లక్షల మంది అంగన్వాడి సెంటర్లు నడుపుతున్నారు మరి ప్రతి అంగన్వాడి సెంటర్ కు 50 కుటుంబాలతో నిత్యం సంబంధాలు ఉంటాయి అంగన్వాడీలు ఐదు శాఖలకు సంబంధించిన సేవలు చేస్తున్నారు వైద్య విద్య రెవిన్యూ పోలీసు వంటి శాఖల పనులు అంగన్వాడీలతో చేయిస్తున్నారు పిల్లలకు చదువు చెప్పడం గర్భిణీ స్త్రీలకు ఆరోగ్యం గురించి చూసుకోవడం బాల్యవివాహాలు చేస్తే అరికట్టడం ఓటరు జాబితాను సరిచేయడం రాయడం వంటి అలాగే సంక్షేమ పథకాలకు కావలసిన సర్వేలు చేయడం వంటి సేవలను చేస్తున్నారు ఎన్ని రకాలు సేవలు చేస్తున్న అంగన్వాడీలను చిన్నచూపు చూస్తున్నాయి ఈ ప్రభుత్వాలు గత ప్రభుత్వంలో 42 రోజులపాటు సమ్మె చేస్తే ప్రస్తుత ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉండి సమ్మె శిబిరాల దగ్గరకు వచ్చి రాబోయే రోజుల్లో మా ప్రభుత్వం వస్తుంది వంద రోజుల్లో మీ సమస్యలను పరిష్కరిస్తామని ముఖ్యమంత్రితో సహా ప్రస్తుతం మంత్రులందరూ ఎమ్మెల్యేలు కూడా మాట ఇవ్వడం జరిగింది ఇప్పుడు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న అంగన్వాడి సమస్యలపై కన్నెత్తి కూడా చూడడం లేదు ఈ జిల్లాలో 18 వేల మంది అంగన్వాడీ టీచర్లు 18,000 మంది అంగన్వాడి హెల్పర్లు ఉన్నారు వీరందరూ కూడా ఈ ప్రభుత్వం ఏదో సహాయం చేస్తుందని ఎదురుచూస్తున్నారు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడం ప్రభుత్వం యొక్క కనీస బాధ్యత 2018 సంవత్సరం లో అప్పటి కేంద్ర ప్రభుత్వం ఒక కమిటీని నియమించి అంగన్వాడి స్థితిగతులపై సర్వే చేయిస్తే కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఆ కమిటీ నిర్ణయించి ప్రభుత్వ ముందు పెట్టింది జీవో కూడా అమలు చేయించారు కానీ ప్రభుత్వాలు అమలు చేయడం లేదు ప్రస్తుతం ఇస్తున్న వేతనానికి ఎన్నో ఏళ్లుగా పోరాటాలు చేస్తే వర్కర్ కు 11000 హెల్పర్ కు 7000 వచ్చింది పెరిగిన నిత్యవసర ధరల వల్ల ఈ జీతాలతో కుటుంబాలను పోషించలేక చాలామంది అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు కావున రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో అంగన్వాడీలకు న్యాయం చేయాలని వారి డిమాండ్ చేశారు తమ సమస్యల పరిష్కారం కొరకు మార్చి నెల రెండవ తేదీన విజయవాడలో జరిగే మహాధర్నకు కార్మికులందరూ పెద్ద ఎత్తున కదలి రావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు జిపి వీరన్న గఫూర్మియా అంగన్వాడి హెల్పర్లు మహేశ్వరి గీత వరలక్ష్మి సుజాత అంగన్వాడి హెల్పర్లందరూ పాల్గొన్నారు


# విద్యాశాఖ మంత్రిని కలిసిన సిపిఐ నాయకులు

- పాఠశాలకు నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలి..సిపిఐ డిమాండ్
- నారా లోకేష్ దృష్టికి పాఠశాల సమస్యలు నిధుల కేటాయింపు కు విజ్ఞప్తి..
- బాలికల టాయిలెట్లు, అదనపు తరగతి గదుల, వాటర్ ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం తక్షణమే పూర్తి చేయాలి..సిపిఐ డిమాండ్



(ఆలూరు మనగళం): మొలగవల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి సిపిఐ నాయకులు చర్యలు ప్రారంభించారు. ఈ నెల 22వ తేదీన మొలగవల్లిలో నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కె. రామకృష్ణ కి పాఠశాల ఉపాధ్యాయులు అక్కడి ప్రస్తుత పరిస్థితులను వివరించారు. పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న మౌలిక సదుపాయాల కొరత, ముఖ్యంగా బాలికల కోసం సరైన టాయిలెట్లు, బాత్రూములు లేకపోవడం వంటి సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా ఎనిమిదేళ్ల క్రితం మంజూరైన రెండు అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు ఇప్పటికీ పూర్తికాకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల అవసరాలపై ఉపాధ్యాయులు ఒక మెమోరాండం అందజేశారు. ఈ విషయాన్ని అత్యంత ప్రాధాన్యతతో తీసుకున్న కె. రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య కలిసి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి పాఠశాల సమస్యలను వివరించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తక్షణమే నిధులు కేటాయించి నిర్మాణ పనులను పూర్తి చేయాలని కోరారు. ప్రస్తుతం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా బాలికలకు సరైన పారిశుద్ధ్య సదుపాయాలు లేకపోవడం వల్ల వారు అసౌకర్యానికి గురవుతున్నారని నేతలు వివరించారు. అదనపు తరగతి గదుల నిర్మాణం పూర్తి కాకపోవడంతో తరగతులు నిర్వహణలో కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. పాఠశాలను విద్యార్థులకు అనుకూలమైన వాతావరణంతో అభివృద్ధి చేయడం ప్రభుత్వ బాధ్యత అని సిపిఐ నాయకులు స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలని, మొలగవల్లి జెడ్ పీ హైస్కూల్ సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని మంత్రి గారిని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుని తక్షణ చర్యలు చేపడుతుందని ఆశిస్తున్నట్లు సిపిఐ నాయకులు తెలిపారు.

# ఏఐటీయూసీ 21వ కర్నూలు జిల్లా మహాసభలకు కరపత్రాలు విడుదల



(ఆలూరు మనగళం): దేశంలోనే మొట్టమొదటి జాతీయ కార్మిక సంఘమైన ఏఐటీయూసీ 1920 అక్టోబర్ 31న బొంబాయిలో స్థాపించబడింది. స్వాతంత్ర్య సమరయోధులు లాల్ లజపతిరాయ్, బిపిన్ చంద్రపాల్, శ్రీపడ్ అమృత్ డాగే, జోహార్ లాల్ నెహ్రూ, తదితరుల ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ సంఘం, కార్మికులకు శ్రమకు తగిన వేతనం, ఎనిమిది గంటల పని విధానం, సమాన హక్కులు మరియు దోపిడీ లేని సమసమాజం లక్ష్యాలతో పోరాటాలు కొనసాగిస్తోంది. మంగళవారం ఆర్ అండ్ బిగ్ గెస్ట్ హౌస్ లో ఏఐటీయూసీ 21వ కర్నూలు జిల్లా మహాసభలను కరపత్రం విడుదల చేస్తూ, ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య మాట్లాడుతూ, మార్చ్ 28, 29, 30 తేదీలలో పశ్చిమ ప్రాంతమైన ఆలూరు నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా నిర్వహించనుంది. ఈ మహాసభలకు సంబంధించిన కరపత్రాలు పట్టణంలోని గెస్ట్ హౌస్‌లో ఆహ్వాన సంఘం ఆధ్వర్యంలో విడుదల చేయబడ్డాయి. మార్చ్ 28న జిల్లా వ్యాప్తంగా దాదాపు 2000 మంది కార్మికులతో భారీ బహిరంగ సభ, ప్రజా ప్రదర్శన నిర్వహించనున్నారు. అలాగే 300 మంది ప్రతినిధులతో ప్రతినిధి మహాసభలు జరుగనున్నాయి. ఈ కార్యక్రమంలో బీకేవైఎం వర్కింగ్ ప్రెసిడెంట్ కె. భూపేష్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పి. రామాంజనేయులు, తాలూకా కార్యదర్శి వి. రంగన్న, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎస్.ఎస్. భాష, రైతు సంఘం మండల కార్యదర్శి చాపల గోపాల్, ఏఐటీయూసీ తాలూకా ఉపాధ్యక్షులు కె. శివ, సిపిఐ సీనియర్ నాయకులు చిలుక ఎర్ర స్వామి తదితరులు పాల్గొన్నారు. జిల్లా మహాసభలను కార్మికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య పిలుపునిచ్చారు..

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక



## కుండలో నీరు సహజ చల్లదనం,
# ఆరోగ్యానికి సులభ మార్గం





మన గళం, ఆరోగ్యం : పాతకాలపు నీటి నిల్వ విధానం కుండలో నీరు నిల్వ చేయడం తెలుగు ఇళ్లలో పాతకాలం నుంచి కొనసాగుతున్న సంప్రదాయంగా పెద్దలు చెబుతున్నారు. మట్టి కుండలో పోసిన నీరు సహజంగా చల్లబడుతుందని పేర్కొంటున్నారు. ఫ్రిజ్‌లు లేని రోజుల్లో ప్రతి ఇంట్లో కుండ తప్పనిసరిగా ఉండేదని గుర్తుచేస్తున్నారు. సహజ చల్లదనం ఎలా వస్తుంది? మట్టి కుండలో చిన్న చిన్న రంధ్రాలు ఉండటం వల్ల నీరు ఆవిరైపోయే ప్రక్రియ ద్వారా చల్లబడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇది విద్యుత్ అవసరం లేకుండా సహజంగా జరిగే ప్రక్రియ అని పేర్కొంటున్నారు. ఫ్రిజ్ నీటితో పోలిస్తే కుండ నీరు తేలికగా, మృదువుగా అనిపిస్తుందని చెబుతున్నారు. ఆరోగ్య పరంగా ప్రయోజనాలు కుండలోని నీరు ఎక్కువగా చల్లగా ఉండకపోవడం వల్ల గొంతు సమస్యలు తక్కువగా ఉంటాయని వైద్యులు సూచిస్తున్నారు. శరీరానికి అనుకూలమైన ఉష్ణోగ్రతలో ఉండటం వల్ల జీర్ణక్రియకు కూడా మేలు చేస్తుందని పేర్కొంటున్నారు. అయితే కుండను శుభ్రంగా ఉంచడం అత్యంత అవసరమని హెచ్చరిస్తున్నారు. పర్యావరణానికి అనుకూలం మట్టి కుండలు పూర్తిగా సహజ పదార్థంతో తయారవడం వల్ల పర్యావరణానికి హానికరం కాదని నిపుణులు చెబుతున్నారు. ప్లాస్టిక్ బాటిళ్లకు బదులుగా కుండలు ఉపయోగించడం మంచి ప్రత్యామ్నాయమని పేర్కొంటున్నారు. కాలం మారినా కుండలో నీరు తాగే అలవాటు ఆరోగ్యానికి, ప్రకృతికి అనుకూలమైన పద్ధతిగా కొనసాగుతోందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## వర్షానికి ముందు వచ్చే మేఘాలు
# ప్రకృతి సంకేతాల అందమైన రూపం

మన గళం, ఆరోగ్యం : ఆకాశంలో మారే రంగులు వర్షం పడే ముందు ఆకాశం ఒక్కసారిగా మారిపోతుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. తెల్లని మేఘాలు క్రమంగా నల్లటి, గుబురు మేఘాలుగా మారుతాయని పేర్కొంటున్నారు. గాలి దిశ మారడం, ఉష్ణోగ్రత తగ్గడం వంటి లక్షణాలు వర్షానికి ముందు కనిపించే సహజ సంకేతాలుగా భావిస్తారని చెబుతున్నారు. మేఘాల ఏర్పాటుకు కారణాలు భూమిపై వేడి పెరగడంతో నీటి ఆవిరి పైకి ఎగసి చల్లబడుతూ మేఘాలుగా మారుతుందని నిపుణులు వివరిస్తున్నారు. వాతావరణంలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు ఈ మేఘాలు గుబురుగా ఏర్పడి వర్షాన్ని కురిపిస్తాయని పేర్కొంటున్నారు. కొన్నిసార్లు మెరుపులు, ఉరుములు కూడా వర్షానికి ముందుగా వినిపిస్తాయని చెబుతున్నారు. రైతులకు ఆశ సంకేతం గ్రామీణ ప్రాంతాల్లో వర్షానికి ముందు కనిపించే మేఘాలు రైతులకు ఆశగా మారుతాయని పేర్కొంటున్నారు. పొలాల్లో విత్తనాలు విత్తిన తర్వాత మేఘాలు కమ్ముకుంటే పంటలకు మేలు జరుగుతుందని రైతులు భావిస్తారని చెబుతున్నారు.



మేఘాల కదలికను చూసి వర్షం ఎప్పుడు పడుతుందో అంచనా వేసే పాత అనుభవాలు కూడా ఉన్నాయని పేర్కొంటున్నారు. ప్రకృతి అందంలో భాగం వర్షానికి ముందు ఆకాశం మబ్బులతో నిండిపోవడం ప్రకృతి అందంలో ఒక ప్రత్యేక దృశ్యంగా నిలుస్తుందని నిపుణులు చెబుతున్నారు. గాలి సువాసన మారడం, చల్లని తాకిడి కలగడం వర్షం రాబోతుందనే సంకేతంగా భావిస్తారని పేర్కొంటున్నారు. ప్రకృతి చక్రంలో వర్షానికి ముందు వచ్చే మేఘాలు ఒక అందమైన, అవసరమైన ప్రక్రియగా నిలుస్తాయని వాతావరణ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# పంటలో మంచా పంట కాపలాకు రైతు జాగ్రత్త




మన గళం, ఆరోగ్యం : పొలాల్లో ఎత్తైన వేదిక పంట పొలాల్లో ఏర్పాటు చేసే ఎత్తైన కట్టడాన్ని "మంచా"గా పిలుస్తారని రైతులు చెబుతున్నారు. బాంబూ, కలప లేదా ఇనుప కడ్డీలతో ఎత్తుగా నిర్మించే ఈ వేదికపై కూర్చొని పంటను గమనిస్తారని పేర్కొంటున్నారు. దూరం వరకు పొలాన్ని ఒకే చూపులో చూడగలిగే విధంగా మంచా నిర్మిస్తారని చెబుతున్నారు. పంట కాపాడే పద్ధత పక్షులు, అడవి జంతువులు పంటను నాశనం చేయకుండా ఉండేందుకు రైతులు మంచాపై కూర్చొని కాపలా కాస్తారని పేర్కొంటున్నారు. ముఖ్యంగా మొక్కజొన్న, వరి, పప్పుధాన్యాల పంటల్లో ఈ విధానం ఎక్కువగా కనిపిస్తుందని చెబుతున్నారు. రాత్రి వేళల్లో కూడా మంచాపై దీపం వెలిగించి పంటను రక్షించే ప్రయత్నం చేస్తారని రైతులు చెబుతున్నారు. యాంత్రిక పరికరాలు లేని రోజుల్లో మంచా రైతులకు ప్రధాన రక్షణ సాధనంగా ఉండేదని పెద్దలు గుర్తుచేస్తున్నారు. పంటను కాపాడడమే కాకుండా, పొలంలో గాలి తాకిడితో కూర్చోవడానికి ఇది ఒక విశ్రాంతి స్థలంగా కూడా ఉపయోగపడుతుందని పేర్కొంటున్నారు. గ్రామీణ వ్యవసాయానికి ప్రతీక పంటలో మంచా గ్రామీణ వ్యవసాయ విధానానికి ఒక గుర్తుగా నిలుస్తుందని నిపుణులు చెబుతున్నారు. రైతు కష్టానికి, అప్రమత్తతకు ఇది ప్రతీకగా భావించబడుతుందని పేర్కొంటున్నారు. కాలం మారినా అనేక ప్రాంతాల్లో మంచా సంప్రదాయం కొనసాగుతూనే ఉందని వ్యవసాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## సూర్య నమస్కారం శరీరానికి శక్తి, మనసుకు సమతుల్యం



మన గళం, ఆరోగ్యం : యోగాలో ప్రముఖ సాధన సూర్య నమస్కారం యోగాలో అత్యంత ప్రాచుర్యం పొందిన సాధనగా గుర్తింపు పొందింది. ఉదయం సూర్యోదయ సమయంలో చేయడం ద్వారా శరీరానికి, మనసుకు ఉల్లాసం కలుగుతుందని యోగా నిపుణులు చెబుతున్నారు. పన్నెండు దశలుగా ఉండే ఈ సాధన శరీరంలోని ప్రధాన భాగాలను చురుకుగా చేస్తుందని పేర్కొంటున్నారు. శారీరక ప్రయోజనాలు విస్తారంగా సూర్య నమస్కారం చేయడం వల్ల కండరాలు బలపడతాయని, శరీరానికి సౌష్టవం వస్తుందని నిపుణులు చెబుతున్నారు. రక్తప్రసరణ మెరుగుపడటంతో గుండె ఆరోగ్యానికి మేలు జరుగుతుందని పేర్కొంటున్నారు. జీర్ణక్రియ, శ్వాసకోశ వ్యవస్థ కూడా చురుకుగా పనిచేస్తాయని సూచిస్తున్నారు. మానసిక ప్రశాంతతకు తోడ్పాటు సూర్య నమస్కారం శ్వాసాభ్యాసాలతో కలిపి చేయడం వల్ల ఒత్తిడి తగ్గుతుందని యోగా గురువులు చెబుతున్నారు. ఏకాగ్రత పెరగడం, ఆత్మవిశ్వాసం మెరుగుపడడం వంటి ప్రయోజనాలు ఉంటాయని పేర్కొంటున్నారు. ఉదయం వేళల్లో ఈ సాధన చేయడం రోజంతా ఉత్సాహంగా ఉండేందుకు దోహదం చేస్తుందని చెబుతున్నారు. నియమిత సాధన అవసరం సూర్య నమస్కారాన్ని ఖాళీ కడుపుతో చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రారంభంలో నెమ్మదిగా చేసి, క్రమంగా సంఖ్య పెంచుకోవాలని చెబుతున్నారు. ఆరోగ్య సమస్యలు ఉన్నవారు యోగా గురువు లేదా వైద్యుల సలహా తీసుకోవాలని సూచిస్తున్నారు. ప్రతిరోజూ క్రమంగా సాధన చేస్తే సూర్య నమస్కారం శరీరానికీ, మనసుకీ సమతుల్యాన్ని అందించే సమగ్ర వ్యాయామంగా నిలుస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## పుచ్చకాయ వేసవిలో సహజ చల్లదనం, ఆరోగ్యానికి తీపి వరం



మన గళం, ఆరోగ్యం : వేసవి కాలంలో అధిక డిమాండ్ పుచ్చకాయ వేసవి కాలంలో ఎక్కువగా వినియోగించే పండ్లలో ఒకటిగా గుర్తింపు పొందింది. ఎండ వేడిని తగ్గించేందుకు ప్రజలు ఎక్కువగా పుచ్చకాయను తీసుకుంటారని వ్యాపారులు చెబుతున్నారు. మార్కెట్లలో వేసవి ప్రారంభం నుంచి ఈ పండు విస్తృతంగా లభిస్తుందని పేర్కొంటున్నారు. శరీరానికి చల్లదనం పుచ్చకాయలో నీటి శాతం ఎక్కువగా ఉండటంతో శరీరానికి తక్షణ చల్లదనం కలుగుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. దాహాన్ని తీర్చడంలో ఇది సహాయపడుతుందని పేర్కొంటున్నారు. ఎండలో అలసటగా అనిపించినప్పుడు పుచ్చకాయ తినడం ఉపశమనంగా పనిచేస్తుందని సూచిస్తున్నారు.

**– పోషక గుణాలు**

పుచ్చకాయలో విటమిన్ సి, విటమిన్ ఎ, యాంటీఆక్సిడెంట్లు ఉండటంతో రోగనిరోధక శక్తి పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. గుండె ఆరోగ్యానికి కూడా ఇది మేలు చేస్తుందని పేర్కొంటున్నారు. తక్కువ కేలరీలు ఉండటంతో బరువు నియంత్రణలో ఉన్నవారికి కూడా అనుకూలమని సూచిస్తున్నారు. జాగ్రత్తలు అవసరం పుచ్చకాయను శుభ్రంగా కోసి, తాజాగా తినాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఎక్కువసేపు కోసిన పండును బయట ఉంచకూడదని పేర్కొంటున్నారు. పరిమిత మోతాదులో తీసుకుంటే పుచ్చకాయ వేసవిలో శరీరానికి చల్లదనం, శక్తి అందించే సహజ పండుగా నిలుస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.



మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# 'ది కేరళ స్టోరీ2' టీజర్ ఉపసంహరణ..




హైదరాబాద్ ఫిబ్రవరి 25, 2026 మన గళం :
వివాదాస్పద కథాంశంతో రూపొందుతున్న ది కేరళ స్టోరీ2 చిత్ర టీజర్‌ను వెనక్కి తీసుకుంటామని నిర్మాతలు కేరళ హైకోర్టుకు వెల్లడించారు. మత విద్వేషాలను రెచ్చగొట్టేలా టీజర్ ఉందంటూ దాఖలైన పలు పిటిషన్లపై విచారణ సందర్భంగా ఈ పరిణామం చోటుచేసుకుంది. విచారణ సందర్భం గా ధర్మాసనం సినిమా విషయవస్తువు మరియు ధృవీకరణ మండలి తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. "కేరళ ఒక లౌకిక రాష్ట్రం. ఎక్కడో జరిగిన కొన్ని వేరుచేసిన ఘటనలను ఆధారంగా తీసుకుని, మొత్తం రాష్ట్రాన్ని అలా చూపించడం సమంజసం కాదు" అని కోర్టు పేర్కొంది. సమాజంలో కల్లోలం సృష్టించేలా, ఒక వర్గాన్ని కించపరిచేలా ఉన్న దృశ్యాలను తీవ్రంగా తప్పుబట్టింది. ఇక ఇటువంటి అభ్యంతరకర అంశాలతో కూడిన చిత్రానికి ధృవీకరణ పత్రం ఎలా జారీ అయిందని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిలిం సర్టిఫికేషన్ను న్యాయస్థానం ప్రశ్నించింది. సామాజిక శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని చిత్ర నిర్మాణంలో జాగ్రత్తలు అవసరమని స్పష్టం చేసింది. న్యాయస్థానం వ్యక్తం చేసిన అభ్యంతరాల నేపథ్యంలో వివాదాస్పద టీజర్‌ను అన్ని సామాజిక మాధ్యమ వేదికల నుంచి తొలగిస్తామని చిత్ర బృందం కోర్టుకు హామీ ఇచ్చింది. ఈ నిర్ణయంతో ప్రస్తుతానికి వివాదం కీలక మలుపు తిరిగినట్లయింది. తదుపరి విచారణలో మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# కోటి రూపాయలు వసూలు చేస్తున్న హీరోయిన్..



హైదరాబాద్ ఫిబ్రవరి 25, 2026 మన గళం :
తెలుగు చిత్రసీమలో కథానాయికల మధ్య పోటీ రోజు రోజుకూ తీవ్రంగా మారుతోంది. సీనియర్ తారలు క్రమంగా తగ్గిపోతుండగా, కొత్త తరం కథానాయికలు తమ స్థానాన్ని బలపరచుకునేందుకు పోటీ పడుతున్నారు. ఒకటి రెండు విజయాలు సాధించగానే భారీగా పారితోషికాలు పెంచడం ఇప్పుడు సాధారణంగా మారింది. అయితే కొన్ని సందర్భాల్లో చిత్రాలు ఆశించిన ఫలితాలు ఇవ్వకపోయినా, మార్కెట్‌లో ఉన్న క్రేజ్ ఆధారంగా పారితోషికం తగ్గించకుండా డిమాండ్ చేస్తున్న కథానాయికలూ ఉన్నారు. ప్రస్తుతం అలాంటి చర్చలకు కారణమైన పేరు కాయదు లోహర్. కాయదు లోహర్ తెలుగులో ఇప్పటివరకు చేసినవి కేవలం రెండు సినిమాలే. అవి వసూళ్ల పరంగా పెద్దగా ప్రభావం చూపకపోయినా, ఆమెకు యూత్‌లో ఉన్న ఆదరణ మాత్రం తగ్గలేదు. సోషల్ మాధ్యమాల్లో ఆమెకు భారీగా అభిమానులు పెరుగుతుండడం, ఆమె ఫోటోలు, వీడియోలు విస్తృతంగా ప్రచారం పొందడం ఆమె క్రేజ్‌కు నిదర్శనంగా నిలుస్తోంది. ముఖ్యంగా ఆమె ఇచ్చే అమాయకమైన భావ వ్యక్తీకరణలు, సరళమైన నటన యువ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటున్నాయి. ప్రస్తుతం ఆమె నాని సరసన తెరకెక్కుతున్న ది ప్యారడైజ్ చిత్రంలో కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రం భారీ స్థాయిలో రూపొందుతోందని సమాచారం. అదనంగా మరో రెండు మధ్యస్థాయి చిత్రాలకు కూడా ఆమె అంగీకరించినట్లు పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆమె ఒక్కో సినిమాకు సుమారు ఒక కోటి రూపాయల వరకు పారితోషికం తీసుకుంటోందనే ప్రచారం జోరుగా వినిపిస్తోంది. అధికారికంగా ఎలాంటి ప్రకటన లేకపోయినా, ఈ మొత్తం తెలుగు చిత్రసీమలో చర్చనీయాంశంగా మారింది. ఇప్పటివరకు ఆమె నటించిన చిత్రాల్లో అల్లూరిలో హీరో శ్రీవిష్ణు సరసన కనిపించింది. ఆ చిత్రం విడుదల సమయంలో పెద్దగా ప్రచారం లేకపోవడం, వసూళ్ల పరంగా ప్రభావం చూపకపోవడం గమనార్హం. అనంతరం విశ్వక్ సేన్తో కలిసి చేసిన మరో చిత్రం కూడా ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయింది. అయినప్పటికీ ఆమెకు అవకాశాలు తగ్గలేదు. అయితే కాయదు లోహర్ కెరీర్‌కు మలుపు తిప్పింది డ్రాగన్ చిత్రం. ఆ చిత్రం భారీ విజయాన్ని అందుకోవడంతో దక్షిణ చిత్రసీమలో ఆమె పేరు మారుమోగింది. అదే విజయంతో ఆమెకు మరిన్ని అవకాశాలు వచ్చాయని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. ఒక ప్రాంతంలో వచ్చిన విజయం, మరొక భాషలో అవకాశాలకు దారితీయడం ప్రస్తుతం సాధారణంగా మారింది. కాయదు విషయంలోనూ అదే జరిగిందని పరిశ్రమ వర్గాల అభిప్రాయం. ఇటీవలి కాలంలో కథానాయికల మార్కెట్ పూర్తిగా మారిపోయింది. చిత్ర విజయాల్లో కథానాయికల పాత్ర కూడా కీలకమవుతోంది. సామాజిక మాధ్యమాల్లో వారి ప్రభావం, అభిమాన వర్గాల స్పందన, ప్రచార కార్యక్రమాల్లో చురుకుదనం ఇవి కలిసి వారి పారితోషికాన్ని నిర్ణయిస్తున్నాయి. కాయదు లోహర్ విషయంలో కూడా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. మొత్తానికి, రెండు తెలుగు చిత్రాలు పెద్దగా విజయాన్ని అందుకోకపోయినా, మార్కెట్‌లో ఉన్న క్రేజ్, ఇతర భాషల్లో వచ్చిన విజయం ఆధారంగా కాయదు లోహర్ తన పారితోషికాన్ని కోటి రూపాయల స్థాయికి తీసుకెళ్లిందనే వార్తలు ఇప్పుడు తెలుగు చిత్రసీమలో హాట్ టాపిక్‌గా మారాయి. రాబోయే చిత్రాలు విజయవంతమైతే ఆమె స్థానం మరింత బలపడే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# కిరణ్ అబ్బవరం రెమ్యునరేషన్ ఏకంగా అంత పెంచాడా?



హైదరాబాద్ ఫిబ్రవరి 25, 2026 మన గళం :
తెలుగు చిత్రసీమలో ఒక్క విజయమే హీరోల మార్కెట్ విలువను ఎంతగానో పెంచగలదనే చర్చ మరోసారి తెరపైకి వచ్చింది. యువ కథానాయకుడు కిరణ్ అబ్బవరం వరుస విజయాలతో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాడు. ఇటీవల విడుదలైన 'క', 'కె ర్యాంప్' చిత్రాలు మంచి వసూళ్లు సాధించడంతో ఆయన మార్కెట్ గణనీయంగా పెరిగిందని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. కథా ప్రాధాన్యానికి ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తూ, హాస్యంభావోద్వేగంసెంటిమెంట్ మేళవింపుతో కథలను ఎంచుకోవడం కిరణ్‌కు ప్లస్ అవుతోందని విశ్లేషణ. "కిరణ్‌తో సినిమా అంటే కనీస వసూళ్లు గ్యారెంటీ" అన్న అభిప్రాయం కొందరు నిర్మాతల్లో ఏర్పడిందని పరిశ్రమలో వినిపిస్తోంది. తాజా ప్రచారం ప్రకారం కిరణ్ అబ్బవరం ఒక్కో చిత్రానికి సుమారు పన్నెండు కోట్ల రూపాయల వరకు పారితోషికం తీసుకుంటున్నారట. ఇటీవల ఓ ప్రముఖ నిర్మాణ సంస్థతో కుదిరిన ఒప్పందంలో కూడా ఇదే స్థాయి మొత్తం ఉన్నట్లు టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన మాత్రం వెలువడలేదు. 'కె ర్యాంప్' తర్వాత ఆయన మరో ప్రేమకథతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ప్రస్తుతం చెన్నై లవ్ స్టోరీ చిత్రంలో నటిస్తున్నారు. ఇందులో కథానాయికగా శ్రీ గౌరీ ప్రియ కనిపించనున్నారు. ఈ చిత్రానికి రవి నంబూరి దర్శకత్వం వహిస్తుండగా, సంగీతాన్ని మణిశర్మ అందిస్తున్నారు. కథను సాయి రాజేష్ సమకూరుస్తున్నారు. నిర్మాత ఎస్‌కే ఎన్ ఈ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నారు. చెన్నై నేపథ్యంగా సాగే ఈ ప్రేమకథలో మొదటి ప్రేమ, సంబంధాల్లోని కొత్త కోణాలను చూపించనున్నట్లు తెలుస్తోంది. సరైన కథల ఎంపికతో ముందుకు సాగుతున్న కిరణ్ అబ్బవరం పారితోషికం పెంపు వార్తలు నిజమైతే, అది ఆయన కెరీర్‌లో మరో కీలక మైలురాయిగా నిలవొచ్చు. వరుస విజయాల జోరుతో తెలుగు చిత్రసీమలో తన స్థాయిని మరింత బల పరుచుకుంటున్నాడని చెప్పవచ్చు.


# ఆ హీరో వల్లే నా జీవితం మారిపోయింది..


## భావోద్వేగానికి లోనైన మృణాల్ ఠాకూర్



హైదరాబాద్ ఫిబ్రవరి 25, 2026 మన గళం :
బాలీవుడ్ నుంచి తెలుగు చిత్రసీమలోకి అడుగు పెట్టి తొలి చిత్రంతోనే విశేష గుర్తింపు పొందిన నటీమణుల్లో మృణాల్ ఠాకూర్ ఒకరు. దర్శకుడు హను రాఘవపూడి తెరకెక్కించిన సీతా రామం చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచ యమైన ఆమె, ఆ చిత్ర విజయంతో పాటు తన నటనతో ప్రత్యేక గుర్తింపును సంపాదించింది. అందం, భావవ్యక్తీకరణ, సహజ నటనతో యువ ప్రేక్షకుల ను ఆకట్టుకుంది. 'సీతారామం' అనంత రం ఆమె నటించిన హాయ్ నాన్న కూడా విజయాన్ని అందుకోవడంతో మృణాల్ తెలుగు చిత్రసీమలో అగ్ర కథానాయికగా నిలుస్తుందనే అంచనాలు వ్యక్తమయ్యాయి. అయితే అనంతరం విజయ్ దేవరకొండతో కలిసి చేసిన ఫ్యామిలీ స్టార్ ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోవడంతో ఆమె సినీ ప్రయాణం కొంత మందగించింది. ఆ తర్వాత ప్రభాస్ నటించిన కల్కి 2898 ఏడిలో ప్రత్యేక పాత్రలో కనిపించింది. ప్రస్తుతం 'డెకాయిట్' అనే చిత్రంలో నటిస్తూ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇదిలా ఉండగా, తాజాగా మృణాల్ చేసిన వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతు న్నాయి. తన జీవితంలో ఒక ప్రముఖ హీరో చెప్పిన మాటలు ఎంతో మార్పు తీసుకు వచ్చాయని ఆమె భావోద్వేగంగా వెల్లడించింది. ఆ హీరో మరెవరో కాదు అక్షయ్ కుమార్. గతంలో తన శరీరాకృతి పై వచ్చిన విమర్శల వల్ల తీవ్రంగా బాధపడ్డానని, కొన్ని సందర్భాల్లో కన్నీళ్లు పెట్టుకున్నానని మృణాల్ తెలిపింది. ఆ విమర్శలు తన ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీశాయని, ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపానని చెప్పింది. అలాంటి సమయంలో అక్షయ్ కుమార్ తనకు ఇచ్చిన సలహా జీవితాన్ని మార్చిందని మృణాల్ వెల్లడిం చింది. "నిన్ను నువ్వుగా అంగీకరించు. ఇతరుల కోసం మారాల్సిన అవసరం లేదు. ఒక పాత్ర కోసం అవసరమైతే మాత్రమే మార్పు చేసుకో" అన్న ఆయన మాటలు తనకు కొత్త ధైర్యాన్ని ఇచ్చాయని తెలిపింది. అప్పటి నుంచి తనకు నచ్చిన విధంగా, సంతోషంగా జీవించేందుకు ప్రయత్ని స్తున్నానని, విమర్శలను పట్టించు కోకుండా ముందుకు సాగుతున్నానని మృణాల్ పేర్కొంది. సినీ జీవితంలో ఎదురయ్యే ఒత్తిడులు, విమర్శలు సహజమే అయినప్పటికీ, వాటిని ధైర్యంగా ఎదుర్కొనడం ముఖ్యమని మృణాల్ సందేశం ఇస్తోంది. తన ప్రయాణంలో ఎదురైన అనుభ వాలను పంచుకుంటూ యువతకు స్ఫూర్తిగా నిలుస్తోంది.

# ఈ జాబిలి అందం చూస్తే చందమామే చిన్నబోతుందేమో!





హైదరాబాద్ ఫిబ్రవరి 25, 2026 మన గళం :
తెలుగు చిత్రసీమకు కొత్త వెలుగులా పరిచయమైన యువ నటి శ్రీదేవి అప్పల్ల ప్రస్తుతం అభిమానుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. సామాజిక మాధ్యమాల్లో చిన్న చిన్న వినోద దృశ్యాలతో గుర్తింపు పొందిన ఆమె, తన సహజ నటనతో వెండితెరపై అడుగుపెట్టి మొదటి చిత్రంతోనే మంచి పేరు తెచ్చుకోవడం విశేషం. అందం, అమాయకత్వం, భావ వ్యక్తీకరణ ఇవి కలిసి ఆమెను యువతకు దగ్గర చేశాయి. కోర్టు చిత్రంలో జాబిలి పాత్రలో నటించి ప్రేక్షకుల మనసులను గెలుచుకుంది. ఆ పాత్రలో ఆమె చూపించిన నిరాడంబరమైన నటన, మృదువైన సంభాషణ శైలి, కన్నుల్లో మెరిసిన అమాయక భావం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా కుటుంబ ప్రేక్షకులు ఆమె పాత్రను ఎంతో ఆదరించారు. ఒక్క సినిమాతోనే మంచి పేరు సంపాదించి, యువ కథానాయికల జాబితాలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును ఏర్పరుచు కుంది. ఆ చిత్రం విజయంతో శ్రీదేవి అప్పల్లకు వరుస అవకాశాలు లభించాయి. ప్రస్తుతం ఆమె చేతిలో రెండు మూడు చిత్రాలు ఉన్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. త్వరలోనే హైకూ అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రంలో ఆమె విభిన్నమైన పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం. అదనంగా 'కోర్టు' చిత్రంలోని హీరో సరసన బ్యాండ్ మేళం అనే మరో చిత్రంలో కూడా నటిస్తోంది. ఈ చిత్రంలో ఆమె పాత్ర మరింత ఉత్సాహభరితంగా, వినోదాత్మకంగా ఉండనుందని చిత్రబృందం చెబుతోంది. సినిమాలకే పరిమితం కాకుండా, సామాజిక మాధ్యమాల్లో కూడా ఆమె చురుకైన పాత్ర పోషిస్తోంది. తరచూ అభిమానులతో మమేకమవుతూ తన చిత్రాలు, వీడియోలు పంచుకుంటోంది. తాజాగా లేత గులాబీ రంగు లెహెంగా లో ఆమె పంచుకున్న ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం పొందుతున్నాయి. ఆ చిత్రాల్లో ఆమె అందం మరింత మెరిసిపోతూ, నిజంగానే జాబిలి భూమిపై దిగివచ్చినట్లుగా ఉందని అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు. యువ కథానాయికల మధ్య పోటీ పెరుగుతున్న ఈ సమయంలో, సరైన కథల ఎంపికతో ముందుకు సాగితే శ్రీదేవి అప్పల్లకు తెలుగు చిత్రసీమలో మంచి భవిష్యత్తు ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. మొదటి అడుగులోనే మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ జాబిలి, రాబోయే చిత్రాలతో తన ప్రతిభను మరింత చాటుకునే అవకాశం ఉందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# 'కాంతార' మిమిక్రీ వివాదం..

# రణవీర్ సింగ్‌కు కోర్టులో స్వల్ప ఊరట



హైదరాబాద్ ఫిబ్రవరి 25, 2026 మన గళం :
కాంతార చిత్రంలో రిషబ్ శెట్టి ప్రదర్శించిన పవిత్రమైన 'వరాహ రూపం'తో పాటు దైవ నర్తకుడి హావభావాలను అనుకరిస్తూ బాలీవుడ్ నటుడు రణవీర్ సింగ్ చేసిన ప్రదర్శనపై కర్ణాటక హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. గత ఏడాది ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా వేడుకల్లో రణవీర్ సింగ్ మాట్లాడుతూ 'కాంతార' చిత్రంలోని నటనను ప్రశంసించే క్రమంలో 'పంజుర్లి' దైవం హావభావాలను వేదికపై అనుకరించారు. ఆ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం పొందడంతో స్థానిక సంస్కృతి, దైవ నర్తకుల మనోభావాలను అవమానించారని ఆరోపిస్తూ ఓ న్యాయవాది పిటిషన్ దాఖలు చేశారు.

# మహిళల టీ20 ప్రపంచకప్ షెడ్యూల్ విడుదల..

## – జూన్ 14న భారత్-పాకిస్థాన్ సమరం!





లండన్ ఫిబ్రవరి 25, 2026 మన గళం :
మహిళల క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న పొట్టి ప్రపంచకప్‌కు సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను అంతర్జాతీయ క్రికెట్ మండలి అధికారికంగా విడుదల చేసింది. జూన్ 12 నుంచి జూలై 5 వరకు ఇంగ్లండ్ వేదికగా జరిగే ఈ మహా టోర్నీ ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ ప్రేమికులను అలరించనుంది. పురుషుల టోర్నీ ముగిసిన కొద్ది నెలల్లోనే మహిళల సమరం ప్రారంభం కావడం విశేషం. దీంతో ఈ ఏడాది క్రికెట్ అభిమానులకు వరుస పండుగలే అన్నట్లుంది. మొత్తం 12 జట్లు ఈ టోర్నీలో పాల్గొంటుండగా, వాటిని రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్ ఏలో భారత్ మహిళల క్రికెట్ జట్టు, పాకిస్థాన్ మహిళల క్రికెట్ జట్టు, ఆస్ట్రేలియా మహిళల క్రికెట్ జట్టు, దక్షిణాఫ్రికా మహిళల క్రికెట్ జట్టు, బంగ్లాదేశ్ మహిళల క్రికెట్ జట్టు, నెదర్లాండ్స్ మహిళల క్రికెట్ జట్టు ఉన్నాయి. బలమైన జట్లు ఒకే గ్రూప్‌లో ఉండటంతో ఈ గ్రూప్‌ను 'గ్రూప్ ఆఫ్ డెత్'గా విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు. ముఖ్యంగా భారత్‌ఆస్ట్రేలియా, భారత్‌దక్షిణాఫ్రికా పోటీలు కూడా రసవత్తరంగా ఉండనున్నాయి. గ్రూప్ బీలో ఇంగ్లండ్ మహిళల క్రికెట్ జట్టు, న్యూజిలాండ్ మహిళల క్రికెట్ జట్టు, వెస్టిండీస్ మహిళల క్రికెట్ జట్టు, శ్రీలంక మహిళల క్రికెట్ జట్టు, ఐర్లాండ్ మహిళల క్రికెట్ జట్టు, స్కాట్లాండ్ మహిళల క్రికెట్ జట్టు తలపడనున్నాయి. ఆతిథ్య జట్టు ఇంగ్లండ్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. జూన్ 12న ఎడ్జ్‌బాస్టన్ మైదానంలో ఇంగ్లండ్‌శ్రీలంక జట్ల మధ్య ప్రారంభ మ్యాచ్ జరుగుతుంది. ఇక అభిమానులు ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్న భారత్‌పాకిస్థాన్ మ్యాచ్ జూన్ 14న జరగనుంది. ఈ పోరు ఎప్పటిలాగే ఉత్కంఠభరితంగా ఉండనుందని క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ రెండు జట్ల మధ్య పోటీకి ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక ఆదరణ ఉంటుంది. టోర్నీలో మొత్తం 33 మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. లీగ్ దశ, సెమీఫైనల్ పోటీలు ఓల్డ్ ట్రాఫోర్డ్, హెడింగ్లే, హ్యాంప్‌షైర్ బౌల్, బ్రిస్టల్ కౌంటీ గ్రౌండ్, ది ఓవల్ వంటి ప్రఖ్యాత మైదానాల్లో జరుగుతాయి. ఫైనల్ మ్యాచ్‌ను ప్రతిష్టా త్మకమైన లార్డ్స్ మైదానంలో నిర్వహించనున్నారు. ప్రపంచ కప్ ఫైనల్‌కు లార్డ్స్ వేదిక కావడం ఈ టోర్నీకి మరింత ప్రతిష్టను తీసుకొచ్చింది. ఈ టోర్నీ మహిళల క్రికెట్‌కు మరింత ప్రాచుర్యం తీసుకురావడంలో కీలకంగా మారనుంది. గత కొన్నేళ్లుగా మహిళల క్రికెట్‌కు ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ పెరుగుతోంది. భారీ ప్రేక్షకాదరణ, ప్రసార హక్కుల విలువ పెరగడం, ప్రొఫెషనల్ లీగ్‌ల వృద్ధి ఇవి మహిళల క్రికెట్ స్థాయిని మరింత ఎత్తుకు తీసుకెళ్తున్నాయి. భారత్ జట్టు గత టోర్నీల్లో మంచి ప్రదర్శన చేసినప్పటికీ టైటిల్ దక్కించుకోలేకపోయింది. ఈసారి బలమైన జట్టుతో బరిలోకి దిగనున్న భారత మహిళలు ట్రోఫీపై కన్నేశాయి. ముఖ్యంగా జూన్ 14న జరిగే భారత్‌పాకిస్థాన్ పోరు టోర్నీకి కీలక మలుపు కావచ్చని భావిస్తున్నారు. మొత్తానికి, జూన్ నుంచి జూలై వరకు సాగనున్న ఈ మహా సమరం ప్రపంచ క్రికెట్ అభిమానులను మంత్ర ముగ్ధులను చేయనుందని అంచనాలు వ్యక్తమవుతున్నాయి. మహిళల క్రికెట్‌లో కొత్త చరిత్ర సృష్టించే సమయం దగ్గరపడుతోంది.

## తిలక్ తొందరపడకు.. ఛేజ్‌మాస్టర్ అవ్వాలంటే కోహ్లిలా ఆడు..!



న్యూఢిల్లీ ఫిబ్రవరి 25, 2026 మన గళం :స్వదేశంలో మూడో ప్రపంచకప్ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టుకు అనూహ్యంగా ఎదురు దెబ్బ తగిలింది. దక్షిణాఫ్రికా జాతీయ క్రికెట్ జట్టు చేతిలో ఎదురైన ఓటమి జట్టు బలహీనతలను బయటపెట్టింది. ముఖ్యంగా టాప్ ఆర్డర్ వైఫల్యం, క్రీజులో ఒక ఎండ్‌లో నిలిచి ఇన్నింగ్స్ నిర్మించే బ్యాటర్ లేమి భారత విజయావకాశాలపై ప్రభావం చూపుతున్నాయి. ఇదే సమయంలో వెస్టిండీస్ క్రికెట్ జట్టు చేతిలోజింబాబ్వే జాతీయ క్రికెట్ జట్టు ఓటమి నేపథ్యంలో గ్రూప్ సమీకరణాలు కఠినంగా మారాయి. ఈ పరిస్థితుల్లో యువ క్రికెటర్ తిలక్ వర్మ కు మాజీ ఆటగాడు మహ్మద్ కైఫ్ కీలక సూచనలు చేశాడు. జట్టులో వరుసగా విఫలమవుతున్న ఓపెనర్లపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా కీలక దశలో బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్ ఆడాల్సిన తిలక్ వర్మ తొందరపాటుతో వికెట్ కోల్పోవడం మాజీ దిగ్గజాలను అసంతృప్తికి గురిచేసింది. సూపర్ దశలో తొలి ఓవర్లో వికెట్ పడిన తర్వాత క్రీజులో నిలబడాల్సిన సమయంలో అతను ఆగ్రహాత్మక షాట్‌కు ప్రయత్నించి ఔటయ్యాడు. దీనిపై సునీల్ గవాస్కర్ కూడా గట్టిగా స్పందించాడు. మహమ్మద్ కైఫ్ తన యూట్యూబ్ వేదికలో మాట్లాడుతూ తిలక్ వర్మకు స్పష్టమైన సలహా ఇచ్చాడు. మూడో స్థానంలో బ్యాటింగ్ చేయాలంటే విరాట్ కోహ్లీ లా ఇన్నింగ్స్‌ను నిర్మించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నాడు. తిలక్‌కు స్వంత శైలి ఉన్నప్పటికీ, జట్టు అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని చివరి వరకు క్రీజులో నిలబడే పాత్ర పోషించాలన్నాడు. జట్టులో ఇప్పటికే దూకుడుగా ఆడే ఆటగాళ్లు ఉన్నందున, ఒకరు బాధ్యతగా నిలబడటం అత్యవసరమని సూచించాడు. ఆసియా కప్ ఫైనల్లో అజేయ అర్ధశతకంతో మెరిసిన తిలక్ వర్మపై ప్రపంచకప్‌లో కూడా పెద్ద ఆశలే పెట్టుకున్నారు. అయితే ఐదు మ్యాచ్‌ల్లో కేవలం 107 పరుగులకే పరిమితమవడంతో విమర్శలు పెరుగుతున్నాయి. ఓపెనర్లు విఫలమయ్యే వేళ క్రీజులో నిలిచి ఇన్నింగ్స్‌ను గాడిలో పెట్టాల్సిన బాధ్యత అతనిపై ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. సెమీస్ అవకాశాల దృష్ట్యా భారత జట్టుకు ఇక ప్రతి మ్యాచ్ కీలకం. మెరుగైన నెట్ రన్‌రేటుతో పాటు మిగిలిన పోరాటాల్లో ఘనవిజయాలు సాధించాల్సిన అవసరం ఉంది. ఇలాంటి సమయంలో తిలక్ వర్మ లాంటి యువ ఆటగాళ్లు ఒత్తిడిని జయించి నిలకడైన ప్రదర్శన ఇవ్వగలిగితేనే జట్టు ముందంజ వేయగలదని విశ్లేషకులు భావిస్తున్నారు.

## భారత మహిళా క్రికెట్ జెర్సీపై తొలి స్టార్..



మెల్బోర్న్ ఫిబ్రవరి 25, 2026 మన గళం :భారత మహిళా క్రికెట్ చరిత్రలో సరికొత్త శకం ప్రారంభమైంది. 2025 వన్డే ప్రపంచకప్‌లో విజేతగా నిలిచిన భారత్ మహిళల క్రికెట్ జట్టు ఇప్పుడు తమ జెర్సీపై తొలి నక్షత్రాన్ని గర్వంగా ధరించింది. అంతర్జాతీయ క్రికెట్‌లో ఒక దేశం ఎన్ని ప్రపంచకప్‌లు గెలుస్తే, వాటి సంఖ్యకు అనుగుణంగా జెర్సీపై నక్షత్రాలను ముద్రించుకునే సంప్రదాయం ఉంది. ఆ చరిత్రలో ఇప్పుడు భారత మహిళల జట్టు కూడా తన ముద్ర వేసుకుంది. ప్రస్తుతం ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న భారత జట్టు ధరించిన కొత్త జెర్సీలో భారత క్రికెట్ నియంత్రణ మండలి లోగోపై మెరిసే ఒక నక్షత్రం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. 1978లో తొలి అంతర్జాతీయ వన్డే ఆడినప్పటి నుంచి ప్రపంచకప్ కిరీటం కోసం ఎదురుచూస్తున్న భారత మహిళల కల 2025లో నెరవేరింది. ఆ విజయానికి గుర్తుగా ఈ తొలి స్టార్ జెర్సీపై స్థానం సంపాదించింది. ఈ మార్పు కేవలం ఒక చిహ్నం మాత్రమే కాదు, మహిళా క్రికెట్ ఎదుగుదలకు ప్రతీకగా నిలుస్తోంది. సంవత్సరాలుగా కృషి, క్రమశిక్షణ, పట్టుదలతో సాధించిన ఈ ఘనత భారత మహిళా ఆటగాళ్ల సాధనకు నిదర్శనం. యువతకు స్ఫూర్తినిచ్చే ఈ విజయ చిహ్నం భారత క్రీడా రంగంలో మహిళల స్థానాన్ని మరింత బలోపేతం చేస్తోంది. సామాజిక మాధ్యమాల్లో ఈ జెర్సీ చిత్రాలు విస్తృతంగా ప్రచారం పొందుతున్నాయి. అభిమానులు గర్వంతో స్పందిస్తూ మహిళా జట్టుకు అభినందనలు తెలియజేస్తున్నారు. పురుషుల జెర్సీపై ఉన్న నక్షత్రాల సరసన ఇప్పుడు మహిళా జట్టు కూడా తన విజయాన్ని ప్రతిబింబించే నక్షత్రాన్ని చేర్చుకోవడం క్రీడాభిమానులకు ఆనందాన్ని కలిగిస్తోంది. మొత్తానికి, జెర్సీపై మెరిసే ఆ ఒక్క నక్షత్రం భారత మహిళా క్రికెట్ ప్రయాణంలో ఒక మైలురాయిగా నిలిచిపోనుంది. ఇది కేవలం గత విజయానికి గుర్తే కాదు, భవిష్యత్తులో మరిన్ని కిరీటాల వైపు దూసుకెళ్లే సంకేతంగా భావిస్తున్నారు.

## ఒకే మ్యాచ్‌లో 31 సిక్సర్లు.. సూపర్-8లో సరికొత్త చరిత్ర



ముంబై ఫిబ్రవరి 25, 2026 మన గళం : టీ20 ప్రపంచకప్ 2026 సూపర్-8 దశలో భాగంగా వాంఖడే స్టేడియం వేదికగా జరిగిన పోరు సరికొత్త చరిత్రను లిఖించింది. వెస్టిండీస్ క్రికెట్ జట్టు, జింబాబ్వే క్రికెట్ జట్టు మధ్య జరిగిన ఈ మ్యాచ్‌లో బ్యాటర్లు సిక్సర్ల సునామీ సృష్టించారు. మొత్తం మ్యాచ్‌లో ఏకంగా 31 సిక్సర్లు నమోదవడం క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ పోరులో ఫోర్లు, సిక్సర్ల వర్షం కురవడంతో ప్రేక్షకులు ఉత్సాహంతో కేరింతలు కొట్టారు. గతంలో 2014లో నమోదైన 30 సిక్సర్ల రికార్డును ఈ మ్యాచ్ చెరిపేసింది. వెస్టిండీస్ బ్యాటర్లు మాత్రమే 19 సిక్సర్లు బాదగా, జింబాబ్వే ఆటగాళ్లు 12 సిక్సర్లతో పోరాడారు. ఒకే మ్యాచ్‌లో ఇంత భారీగా సిక్సర్లు నమోదవడం టీ20 చరిత్రలో ఇదే తొలిసారి కావడం విశేషం. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 254 పరుగుల మహత్తర స్కోరు సాధించింది. ఆరంభం నుంచే దూకుడు ప్రదర్శించిన విండీస్ బ్యాటర్లు బౌలర్లపై ఆధిపత్యం చెలాయించారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన జింబాబ్వే జట్టు ధైర్యంగా పోరాడినా, కీలక దశల్లో వికెట్లు కోల్పోవడంతో మ్యాచ్‌పై పట్టును కోల్పోయింది. చివరకు వెస్టిండీస్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో 107 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ విజయంతో వెస్టిండీస్ సెమీఫైనల్ రేసులో తన అవకాశాలను మరింత బలోపేతం చేసుకుంది. మరోవైపు జింబాబ్వే జట్టు ఓటమి చవిచూసినా, వారి పోరాట స్ఫూర్తి అభిమానుల ప్రశంసలు అందుకుంది. మొత్తం మీద ఈ సూపర్-8 పోరు సిక్సర్ల తుఫాన్‌తో క్రికెట్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోనుంది.ఈ విజయంతో వెస్టిండీస్ సెమీఫైనల్ రేసులో తన అవకాశాలను మరింత బలోపేతం చేసుకోగా, జింబాబ్వే ఓటమి చవిచూసినా వారి పోరాటస్ఫూర్తి అభిమానుల ప్రశంసలు అందుకుంది. మొత్తంగా ఈ సూపర్-8 పోరు సిక్సర్ల తుఫాన్‌తో టీ20 చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే మ్యాచ్‌గా నిలిచింది.

## ఆస్ట్రేలియాపై స్మృతి మంధన అరుదైన రికార్డు



బ్రిస్బేన్ ఫిబ్రవరి 25, 2026 మన గళం :
భారత మహిళా క్రికెట్‌లో స్థిరత్వానికి ప్రతీకగా నిలిచిన స్మృతి మంధన మరోసారి తన ప్రతిభను చాటుకున్నారు. ఆస్ట్రేలియా గడ్డపై జరుగుతున్న తొలి వన్డే పోరులో అద్భుతమైన అర్ధశతకంతో మెరిసిన ఆమె, పలు అరుదైన రికార్డులను సొంతం చేసుకున్నారు. బలమైన ప్రత్యర్థిగా పేరుగాంచిన ఆస్ట్రేలియా మహిళల క్రికెట్ జట్టుపై ఆమె చూపిన ఆధిపత్యం మరోసారి చర్చనీయాంశమైంది. ఈ మ్యాచ్‌లో బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్ ఆడిన మంధన, వన్డే రూపంలో ఆస్ట్రేలియాపై 11 సార్లు యాభైకి పైగా పరుగులు సాధించిన ఘనతను అందుకున్నారు. దీంతో ఆసీస్ జట్టుపై అత్యధిక అర్ధశతకాలు సాధించిన తొలి ఆసియా మహిళా క్రికెటర్‌గా చరిత్ర సృష్టించారు. ప్రపంచ క్రికెట్‌లో ఆస్ట్రేలియా జట్టుపై స్థిరంగా రాణించడం అంత తేలికైన విషయం కాదు. అలాంటి జట్టుపై పదేపదే నిలకడగా రాణించడం మంధన ప్రత్యేకతను చూపిస్తోంది. బ్రిస్బేన్ మైదానంలోని బౌన్సీ పిచ్‌లపై బ్యాటింగ్ చేయడం చాలా సవాలుతో కూడుకున్నది. అయితే మంధన తన క్లాస్ ఆటతీరుతో ఆ సవాలును సమర్థంగా ఎదుర్కొన్నారు. ఆరంభంలోనే దూకుడు ప్రదర్శించకుండా, పరిస్థితులకు అనుగుణంగా ఆడి ఇన్నింగ్స్‌ను నిర్మించారు. ఒత్తిడిలోనూ తడబడకుండా భారత జట్టుకు బలమైన పునాది వేశారు.

Printed,edited,published and owned by Nagaruru Raghavendra, Printed At : Global Printers, D.No 10 MIE Industrial Estate, Kallur, Kurnool. AP.
Published From H.NO.45/139, Narasimha Reddy Nagar, Kurnool-518004.A.P. Mobile Number : 9160686078. RNI NO. AP TEL/2007/74310.